
నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ఆదివారం
6 నవంబరు 2016

సనాతన హిందూ పరిరక్షకుడు



ఛైర్మన్‌తో ముఖాముఖి



నూకారపు సూర్యప్రకాశరావు
ఛైర్మన్, సూర్య తెలుగు దిన పత్రిక

ప్ర: తాగునీటికే తీవ్ర కరువు పొంచివున్న పరిస్థితులలో ఎక్కువ నీరు అవసరం అయ్యే వరి, గోధుమ పంటలు పండించడం ఎంతవరకూ సబబు. అంతరపంటలయిన చిరుధాన్యాలు, తృణ ధాన్యాల పంటలపై రైతులు దృష్టిపెడితే బాగుంటుంది. వీటికి అవసరం అయ్యే నీరు కూడా తక్కువే. ప్రభుత్వం ఆ దిశగా ఎందుకు ప్రయత్నించడంలేదు. రైతులకు అవగాహన కల్పించడం లేదు?

-ఎ.నరసింహరాజు, భీమవరం

జ: హరిత విప్లవం తర్వాత వరి ఉత్పాదన భారీఎత్తున పెరిగింది. అయితే చిరుధాన్యాలు, తృణధాన్యాల సాగు మాత్రం దారుణంగా తగ్గిపోయింది. ఎక్కువగా వరి, గోధుమ పంటలు పండించడం వలన నీటి అవసరం బాగా పెరిగిపోయింది. గతంలో మధ్యప్రదేశ్‌లో గోధుమకు బదులుగా బార్లీ పంటను ప్రోత్సహించేందుకు గట్టి ప్రయత్నమే జరిగింది. గోధుమ పంట దిగుబడికి వచ్చేలోపు ఆరుసార్లు నీరుపెట్టాలి, బార్లీకి మూడుసార్లు పెడితే సరిపోతుంది. ప్రభుత్వాలు మద్దతు ధరతో ధాన్యాన్ని సేకరిస్తుండటం, కొన్ని పంటలకే మద్దతు ధరలుండటం వంటి విధానాల వల్ల తేలికగా పంట పద్ధతులు మార్చుకునే వీలుండటం లేదు. ఈ నేపథ్యంలో రైతులు వరిని వదిలిపెట్టి తృణ, చిరు ధాన్యాల పంటలు సాగుచేయాలంటే వాటికి కూడా మద్దతు ధర కల్పించాల్సిన అవసరం ఉంటుంది. మిగతా పంటల విషయంలో కూడా సాగు పరిస్థితులను మెరుగుపరచాల్సిన అవసరం ఉన్నా డిమాండ్ ఎక్కువగా ఉన్నందున ముందుగా వరి విషయంలో తక్షణమే దిద్దుబాటు చర్యలు ఆరంభించాలని పంటల నిపుణులు అభిప్రాయపడు తున్నారు. పరిస్థితులను బట్టి నీటి అవసరం అంతగా ఉండని డ్రై సీడింగ్ వంటి వరి సాగు పద్ధతులకు మళ్లటం, సాగునీటి అవసరాల కోసం చెరువులు, కుంటల వంటి ఉపరితల నీటి వనరుల మీదే ఆధారపడుతూ కేవలం కరవులు, క్షామాల్లోనే భూగర్భ జలాలను ఆశ్రయించటం అవసరమని ఆహార పంటల నిపుణులు సిఫార్సు చేస్తున్నారు. పంట పద్ధతులను మార్చుకోవటమన్నది ఎన్నో సామాజిక, రాజకీయ, ప్రభుత్వ విధానాలతో ముడిపడినందున ఇప్పటికిప్పుడే పరిస్థితి మారిపోకపోవచ్చుగానీ భూగర్భం ఖాళీ అయిపోతూ నీటి కరవు కమ్ముకొస్తున్న నేపథ్యంలో దీనికి అట్టే సమయం లేదని మాత్రం గుర్తించక తప్పదు.

ప్ర: ఉత్తరప్రదేశ్ రాజకీయాలు రోజురోజుకూ గాడితప్పుతున్నాయి. వచ్చే సంవత్సరం జరగబోయే ఎన్నికలు అధికారపక్షానికి చెమట్లు పట్టిస్తున్నాయి. ఈ స్థితిలో కుటుంబ కలహాలు పరిపాలనను మరింత జఠిలం చేస్తున్నాయి. వచ్చే ఎన్నికలలో ఈ ప్రభావం అధికారపక్షంపై ఏ మేరకు ఉండనుంది? ప్రతిపక్షాలకు ఛాన్స్ ఇచ్చినట్లేనా?

-వి.హేమంత్, తెనాలి

జ: ములాయంసింగ్ యాదవ్ కుటుంబం ప్రస్తుత వివాదాన్ని సత్వరం పరిష్కరించుకొనకపోతే పరిస్థితి పూర్తిగా చేజారుతుంది. ఆ పార్టీ కోలుకోలేని విధంగా దెబ్బతింటుంది. తాత్కాలికంగా సద్దుబాటు చేసుకొన్నా, సమస్య నీడలా వెన్నాడుతూనే ఉంటుంది. స్థితిగతులు ఇదివరకటివలె మాత్రం ఉండవు. అసలు ఈ సమస్యను ములాయం కుటుంబం ఏవిధంగా పరిష్కరించుకొంటుందన్నదే అంతుపట్టడంలేదు. అంతా తమదే పైచేయి కావాలనుకొనే వారే. ఒక అడుగు దిగిరావడానికి ఎవ్వరూ సిద్ధంగా లేరు. ఒకవేళ ఆ కుటుంబం...దాంతో పాటు పార్టీ విచ్ఛిన్నమైతే మరింత అస్థిరత ఏర్పడుతుంది. ఓట్లు సంపాదించిపెట్టగల జనాకర్షణశక్తి ఆ పార్టీలో ములాయం ఒక్కరికే ఉంది. రాజకీయాలకు సంబంధించినంతవరకు చరమదశలో ఉన్న ములాయమే ఈ పార్టీకి నేటికీ జీవశక్తి. పార్టీ ఆయనమీదే పూర్తిగా ఆశలు పెట్టుకొంది. శివపాల్ యాదవ్, ములాయం నీడలాంటి వ్యక్తి. సొంత వ్యక్తిత్వం కలిగిన నాయకుడు కాదు. అఖిలేశ్ ఇంకా ఎదగలేదు. అట్టడుగుస్థాయిలో సంబంధాలు ఏర్పరచుకోలేదు. వివిధ అంశాల లోతుపాతులు పెద్దగా తెలీవు. ఆయన తీసుకొన్న కొన్ని నిర్ణయాలను రాబోయే ప్రభుత్వం తిరగదోడవచ్చు. రాష్ట్ర సర్కారు ఏటా ప్రదానంచేసే యశభారతి అవార్డు కింద విజేతకు రూ.11లక్షల నగదు బహుమతి ఇస్తారు. అలాంటి బహుమతి గ్రహీతలకు నెలవారీ రూ.50, 000 పింఛను ఇస్తోంది అఖిలేశ్ ప్రభుత్వం. ప్రపంచంలో ఎక్కడ కనీ వినీ ఎరుగని విడ్డూరమిది. ప్రజాధనాన్ని ఈ విధంగా ఆయన విచ్చలవిడిగా ఖర్చుచేసేస్తున్నారు. అఖిలేశ్ నేతృత్వంలో పాలన అదుపు తప్పిందన్న భావన ఇప్పటికే ప్రజల్లో బలంగా నాటుకుపోయింది. ఈ నేపథ్యంలో కుటుంబంలో రాజకీయ కుమ్ములాటలు విపక్షాలకు అనుకోని వరంగా కలిసివచ్చే అవకాశం కనిపిస్తోంది. ప్రస్తుత కుమ్ములాటలు సమాజ్‌వాదీ పార్టీకి తీవ్ర నష్టం కలిగించాయి. తగాదాను పరిష్కరించుకొన కుండా ఇలాగే ఎన్నికలకు వెళితే, ఆ పార్టీ దెబ్బతినడం ఖాయం. భూస్వామ్య తరహా ఆనువంశిక రాజకీయం అంతానికి అది ఆరంభం కావచ్చు. ఆనువంశిక రాజకీయాలు చేస్తున్న అన్ని కుటుంబాలకు ఇదొక హెచ్చరిక, గుణపాఠం. భారత రాజకీ యాల్ని పట్టిపీడిస్తూ, ప్రజాస్వామ్యాన్నే హాస్యాస్పదంగా మార్చేస్తున్న పెనురుగ్మతకు ఈ పరిణామం తగిన చికిత్సగా ఉపయోగపడవచ్చు.

ప్ర: కేంద్ర ప్రభుత్వం ఆంధ్రరాష్ట్రానికి ఇచ్చిన ప్యాకీజీతో లాభమా లేక నష్టమా? హోదా వస్తే ఎలా ఉంటుంది? ప్యాకేజీయే బెటరా? జనం మాత్రం ప్యాకేజీ, హోదా వ్యవహారంలో తీవ్ర గందరగోళ పరిస్థితులలో ఉన్నారు.

-ఎన్.నీలకంఠం, గుంటూరు


జ: ప్రత్యేక హోదా పేరుతో ప్రజలను గందరగోళపరుస్తూ, అదొక సంజీవినిగా ప్రభుత్వ, ప్రతిప్రక్షాలు ప్రచారం చేస్తు న్నాయి. ప్రత్యేక హోదా వల్లే రాష్ట్రం బాగుపడు తుందని జగన్ పార్టీ నిరసనలు చేపడుతున్నది. చట్టం, ప్రత్యేక హోదా, ప్యాకేజీ చుట్టూనే గత రెండు సంవత్స రాలుగా ఏపీ రాజకీయాలు తిరుగుతున్నాయి. రాజకీయ పార్టీలన్నీ తమ స్వార్థం కోసం ప్రత్యేక హోదా పేరుతో ప్రజలను తప్పుదారి పట్టించేం దుకు ప్రయత్నిస్తున్నాయి. పోలవరం, రాజధాని నిర్మానం, లోటు బడ్జెట్‌కు మాత్రమే పునర్విభజన చట్టం ప్రకారం కేంద్రం నిధులివ్వాల్సి వస్తుంది. వీటన్నిటినీ ప్రత్యేక హోదా, ప్యాకేజీలో కలుపుతున్నారు. నిర్వాసితుల సమస్య పరిష్కారం కాకుండా ప్రాజెక్టులు చేపట్టకూడదని సుప్రీంకోర్టు తీర్పు నిచ్చింది.

మెయిల్ అడ్రస్

SPR publications, Surya Soudha, Plot.No: 185,
M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar,
Chandanayak Thanda, Madhapur, Opp: Hi-Tech City, Hyderabad - 500 072

లెజెండ్

మాక్స్‌ప్లాంక్ క్వాంటమ్ థీరీ



ఐన్ స్టీన్ సాపేక్ష సిద్ధాంతం ఎంతటి బ్రహ్మపదార్థమో మాక్స్ ప్లాంక్ క్వాంటం థీరీ కూడా అలాంటిదే .జర్మనీదేశంలో కీల్ నగరంలో 23-4-1858న మాక్స్ ప్లాంక్ జన్మించాడు .అతని జీవితకాలం జర్మన్ సామ్రాజ్య ఉత్తాన పతనాలతో ముడిపడి ఉంది. తండ్రి కాన్స్టి ట్యూషనల్ లా లో ప్రొఫెసర్. సైన్సుకున్న మానవీయ బాధ్యతలను కొడుక్కి ఎప్పుడూ గుర్తు చేస్తుండేవాడు .దేనినైనా ప్రయోగాత్మక పరిశోధన తోనే నమ్మాలి అని బోధించేవాడు.

యువ ప్లాంక్ మ్యూనిచ్‌లోని మాక్సి మిలీనియం జిమ్నేషియంలో లెక్కలు ముఖ్య విషయంగా చదివాడు. చిన్నప్పటినుండి ఈ ప్రపంచం మనిషికంటే ఎదోరకమైన స్వతంత్రాన్ని కలిగి ఉంది అనిపించేది. తండ్రితో బాటు అతని హైస్కూల్ టీచర్ మూలర్ కూడా ప్రోత్సహించాడు. హాస్యాన్ని మిళితం చేస్తూ ఆయన బోధించే విధానం ప్లాంక్‌కు బాగా నచ్చింది. కన్సర్వేషన్ ఆఫ్ ఎనర్జీని చాలా చక్కగా ఉదాహరణగా బోధించిన తీరు మర్చిపోలేదు. మూలర్ దాన్ని వివరిస్తూ ఒక పెద్ద రాయిని కట్టే బిల్డింగ్ మీదకు మనం ఏంతో శక్తి వినియోగించి చేర్చాలి. శక్తి ఎప్పుడూ నశించదు అది దానిలో కొన్నేళ్ళవరకు నిలవ ఉంటుంది. దురదృష్టవశాత్తు అది ఒకవేళ ఏదో ఒక రోజు అక్కడ పట్టు తప్పి వదులైతే, దాచుకున్న శక్తినంతా దారినపోయే దానయ్య నెత్తిమీదపడి బుర్ర బద్దలు చేస్తుంది అని చెప్పాడు ప్లాంక్ . ఆయనను ప్రభావితం చేసినవాడు మూలర్ .

హైస్కూల్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి మొదట మూడేళ్ళు మ్యూనిచ్ యూనివర్సిటిలో, మరో ఏడాది బెర్లిన్ యూనివర్సిటీలో చదివాడు. బెర్లిన్‌లో హెల్మ్ హోల్ట్జ దగ్గర చేరాడు .ఆయన ఫిజియాలజిస్ట్ మాత్రమే కాక ఫిజిసిస్ట్ కూడా. కానీ బోధన ఆకర్షణీయంగా ఉండేదికాదు. ఆయనక్లాస్ అంటే బోర్ అనిపించేది. కాని ఫిజికల్ కెమిస్ట్ అయిన కిర్చాఫ్ ప్లాంక్‌కు దేర్మో డైనమిక్స్‌పై ఆసక్తికలిగించాడు. అందులో ముఖ్యంగా రెండవ ధర్మో డైనమిక్స్ లా పై అధిక ఆసక్తికలిగించాడు. దీనినే పరిశోధన అంశంగా తీసుకొని 1879లో డాక్టరేట్ పొందాడు. ఈ సూత్రమే మిగిలిన పరిశోధనలకు కేంద్రమైంది .అతని తెలివితేటలకు ప్రతిఫలంగా కీల్ యూని వర్సిటీలో 28 ఏళ్ళకే అసోసియేట్ ప్రొఫెసర్ అయ్యాడు .కిర్చాఫ్ మరణం తర్వాత బెర్లిన్ యూనివర్సిటిలో ప్రొఫెసర్ ఎక్స్ట్రా ర్డినరస్ అయిపోయాడు.

1879 నుండి 1899 వరకు ఇరవై ఏళ్ళు ప్లాంక్ దేర్మల్ రేడియేషన్ సమస్యపై తీవ్రంగా పరిశోధనలు చేశాడు .అప్పటికి తెలిసిన విషయం ఏమిటి అంటే వేడివస్తువులు ఉష్ణ వికిరణం(రేడియేషన్) చేస్తాయి..ఉష్ణం ఇంకాపెరిగితే కాంతిని వెదజల్లుతాయి..వేడి ఎక్కువైతే ఈ కాంతి కనపడని ఇన్ఫ్రా రెడ్ నుండి, కాంతి హీన ఎరుపునకు, సింధూరం ఎరుపునకు (స్కార్లెట్) చివరికి పసుపురంగుకు మారుతుంది . ఇంకా వేడి ఎక్కువైతే తెల్లని వేడి (వైట్ హాట్)గా మారతాయి . ప్రతి ఉష్ణోగ్రత వద్ద వెలువడే రేడియేషన్‌ను ప్రిజం (పట్టకం) ద్వారా విశ్లేషించవచ్చు. అది కొన్ని రంగుల సమూహంగా, ప్రతి రంగుకు ఒక నిర్దిష్ట వేవ్ లెంగ్త్ (తరంగ దైర్ఘ్యం)తో వెలువడుతుంది .ఉదాహరణకు ఒక ఇనప ముక్కను ఇలా పసుపు రంగు వచ్చేదాకా వేడి చేస్తే,అప్పుడది నిజంగానే రెడ్,ఆరంజ్,ఎల్లో,గ్రీన్ బ్లూ రంగులసముదాయాన్ని ఇస్తుంది అందులో గ్రీన్ బ్లూ చాలా తక్కువ కాంతితో ఉంటె ఎల్లో చాలా ప్రకాశామానంగా ఉంటుంది .

కిర్చాఫ్ శాస్త్ర వేత్త ఇలా కనిపించే రంగులనేకాక , రంగుల పంపకం ఉష్ణం మీదనే తప్ప పదార్థం మీద ఆధారపడి ఉండదు అని కనుక్కున్నాడు .ఈ స్వతంత్రం టెంపరేచర్ ,వేవ్ లెంగ్త్ లకే చెందిన ఒక ప్రక్రుతి సిద్ధాంతానికి దారి తీసింది. దీనిపై చాలా పరిశోధనలు జరిగాయి సిద్ధాంతాలు వచ్చాయి. కలర్ డిస్ట్రిబ్యూషన్ విషయంలో ఏదైనా ఫార్మ్యులా ఉండి ఉండాలని అనిపించింది ఈ డిస్ట్రిబ్యూషన్ వర్ణమాల (స్పెక్ట్రం)లో ఏదో కొద్ది మేర కే ఉన్నట్లు గమనించారు .

ఇప్పుడు మాక్స్ ప్లాంక్ ఒక కొత్త సూత్రం కనిపెట్టే పనిలో మునిగిపోయాడు. బ్లాక్ బాక్స్ అంటే బోలుగా ఉండే వస్తువు రేడియేషన్‌పై పరిశోధన సాగించాడు . దాన్ని వేడి చేస్తే దాని లోపలి ఒకవైపు గోడలు రేడియేషన్‌ను వెదజల్లితే, ఎదురుగా ఉండే గోడలు రేడియేషన్‌ను హరిచి (అబ్సార్బ్)నట్లు గమనించాడు. ఈ బ్లాక్ బాడీ లేక కేవిటీ రేడియేషన్ కోసం మెథడ్ ఆఫ్ లిమిట్స్ ను ఉపయోగించక తప్పదనుకున్నాడు. ఇదిఫిజిక్స్, లెక్కలలో బాగా శక్తివంతమైన ఆయుధం వంటిది. ఎప్పుడైతే సూటిగా గణనకు (కంప్యుటేషన్)కండిషన్లుఉపయోగపడవో అప్పుడే దీన్ని సంజీవినిలాగా వాడుతారు.ఇది ఒక కృత్రిమ నియమాన్ని (కండిషన్)ను ఏర్పరచి మనం సాధించాలనుకొనే ఫలితానికి తోడ్పడుతుంది.అప్పుడు మనకు కావాల్సిన ఫార్మ్యులా వస్తుంది.ఇందులో అవాస్తవిక ఊహ (ఫాల్స్ అస్సప్షన్) కూడా ఉంటుంది.క్రమంగా క్రుత్రిమతను తగ్గించుకుంటూ సున్నా దాకా పోతారు.అప్పుడు మనం కోరుకొనే ఫార్మ్యులా వస్తుంది అందులో కల్పించిన కృత్రిమత ఉండదు .ఇదేసరైన మాధానంగా అన్ని పరీక్షలకు తట్టుకొని నిలబడుతుంది. ప్లాంక్ బ్లాక్ బాడీ రేడియేషన్ నిరంతర ప్రవాహం అని, ప్రతిరంగు శక్తితో ఉంటుందని నమ్మాడు.ఇక్కడే ప్లాంక్ పొరబడ్డాడు .నిరంతరరేడియేషన్ ప్రవాహంగా కనిపించేదానిలో.చిన్న చిన్న శక్తి విస్ఫోటనాలు (బరస్ట్)ఉన్నాయి.ప్రతి విస్ఫోటనాకికి నిర్ణీత శక్తి ఉంటుంది .ముందు ఫార్మ్యులా సాధించి తర్వాత వీటి సంగతి చూద్దాం అనుకొన్నాడు.చివరికి ప్లాంక్ ఫార్మ్యులా ఖచ్చితంగా ప్రయోగాత్మక కొలతలకు సరిపోయింది.ఈ దశలో కొందరు శాస్త్ర వేత్తలు తమ కృత్రిమ ఊహలు నిజంగానే నిజమయ్యాయని భావించారు.

కవలం స్వశక్తితో పైకివస్తారు కొందరు. వారి దగ్గర అదృష్టాన్ని గురించి మాట్లాడడం నిష్ప్రయోజనం. -ఇట్ బవై.

నల్లని రాగం

జ్ఞాపకంలోకి మెలుకువ
నిజంలోకి పరకాయ ప్రవేశం
తిరునాళ్ళలో తప్పిపోయిన
పిల్లాడు
తిరిగొచ్చి అమ్మ చుట్టూ పోరాడి
నట్లు
నేను కూడా అలా చుట్టినట్లు
ఒక సుదీర్ఘ
మరణం లాంటి
స్పృహలోకి వచ్చినప్పటి సన్ని
వేశం
లోలోపల కుమిలిపోతున్న
దుఃఖ జాడ
కనిపించని కన్నీటిధార
కాలం కత్తికి తెగని ఎదురు
చూపు
విడివిడిగా రాలిపోయే మాటలు
దయామృతాన్ని కురిపించే
చూపులు
జీవనదిలా ప్రవహించే విరహాన్ని
బాసే
కరుణాస్పర్శ
ఒక చలికాలపు రాత్రి
సుస్త చైతన్యంలో అలజడి
చుట్టుకున్న చీకటి చెంత సందడి
మళ్ళీ మళ్ళీ పల్లవించిన నల్లని
పాట
చెదిరిన వర్ణాలన్నీ కలిసిపోయిన
నల్లటి చిత్రం
జీవితమంతా వెంటాడే నల్లని
రాగం

– సంపంగివారి జయ
చంద్రారెడ్డి, బాపట్ల,
గుంటూరు జిల్లా



రన్నింగ్ వాయిస్



పజిల్స్ పెంచాలి

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

–హేమంత్, మౌలాలి

కలర్ పేజీలు

కవర్ పేజీ కథనం సందర్భోచితంగా ఉంటోంది. పబ్లిక్‌ను ఇన్‌వాల్వ్ చేసే శీర్షి ఎకలు ఇస్తే బాగుంటుంది. అలాగే పాఠకుల అనుభవాలతో కూడిన ఓ శీర్షిక నిర్వహించండి. యూత్‌ను ఎంక రేజ్ చేసే శీర్షికలు, ఆడవారికి నచ్చే ఐటమ్స్ అన్నీ కవర్ అయితే సండే మరింత జనరంజకంగా ఉంటుంది. అన్నీ కలర్ పేజీలలో ఉండేలా చూడండి.

వింతలు విశేషాలు

ఈ వారం వింతలు విశేషాలు ఎంతగానో బాగున్నాయి. వాస్తు సమాధానాలు సంతృప్తికరంగా ఉంటున్నాయి. న్యూమరాలజీ ద్వారా సమస్యలను పరిష్కరించుకుంటున్నాము. చక్కని శీర్షికను ఇలాగే కొనసాగించండి. పిల్లల పేజీలు పెంచితే బాగుంటుంది. ఎక్కువగా పజిల్స్ ఇస్తే మరింత బాగుంటుంది.

'కూని'రాగాలు

✦ అందాలు పెట్టుబడిగా....
అందలాలు ఎక్కేస్తున్నారు..!

✦ అవినీతి పునాదులపై ....
ఆస్తులు కూడగట్టేస్తున్నారు..!

✦ విశ్వాసాలను కోల్పోయినా....
పదవుల్లో కొనసాగేస్తున్నారు..!

✦ నమ్మకాన్ని అంగళ్లలో....
అమ్మకానికి పెట్టేస్తున్నారు..!

✦ మంచితనాన్ని మచ్చుకైనా....
కనిపించకుండా పాతరేస్తున్నారు..!

- కూనిరెడ్డి శ్రీనివాస్

కిరాతకుడు...

పరమ కిరాతకుడైన ఓ ఆఫీసర్... ఆ ఊళ్లో ఉండే పెద్ద మనిషి మాట్లాడుకుంటున్నారు.

'మీరు ట్రాన్స్‌ఫర్ అయి వెళ్లిపోతే ఇక ఈ డిపార్ట్ మెంట్‌కు దిక్కుండదండీ...!'

'అలా అనుకోనక్కర్లేదయ్యా...! నా కంటే మంచివాడు రావచ్చు కదా..?'

'ఊళ్లో వారంతా అదే ఆశతో ఉన్నారండీ...కానీ ప్రతిసారీ పరమకిరాతకులొస్తున్నారు కదండీ!'

అసలు విషయం చెప్పు...

'అయ్యా! మీకో దుర్వార్త. మీ భార్య కొద్ది రోజుల్లో హత్యచేయబడుతుంది.' కేడీ కనకారావు చేయిచూసి చెప్పాడు జ్యోతిష్యుడు.

'ఆ సంగతి నాకు తెలుసు. ఇంతకీ నేను దొరికిపోతానా? లేదా? అది చెప్పు' అడిగాడు కేడీ కనకారావు.

కొత్తగా అనిపించలేదండి..!


"ఇదేంటి ఇంత ఇబ్బందిగా అనిపిస్తుంది?" అంది శోభనం గదిలో పెళ్లికూతురు.

"కొత్తకదా అలాగే అనిపిస్తుందిలే..!" అన్నాడు పెళ్లికొడుకు.

"ఇంతకుముందు ఇలా ఎప్పుడూ అనిపించలేదండి..!" అని నాలుక కరుచుకుంది పెళ్లికూతురు.

ఫన్చ్

నారు





లైఫ్ ఆఫ్ పై

యాన్ మార్టెల్ రాసిన నవల ఆదరంగా దర్శకుడు ఆంగ్ లీ రూపొందించిన లైఫ్ ఆఫ్ పై చిత్రం 2012లో విడుదలై ఆస్కార్ అవార్డుల రేసులో పదకొండు నామినేషన్లు దక్కించుకుని, అందరి దృష్టినీ తన వైపు తిప్పుకుంది. ఉత్తమ చిత్రం, ఉత్తమ సినిమాటోగ్రఫి, ఉత్తమ దర్శకుడు, ఉత్తమ గాయని సహా 11 విభాగాల్లో లైఫ్ ఆఫ్ పై నామినేషన్లు పొందింది.

సముద్రంలో ప్రయాణిస్తున్న ఒక పెద్ద షిప్ మునిగిపోగా అందులో నుంచి బతికిన పై అనే 16 సంవత్సరాల యువకుడు అక్కడి నుండి ఒక చిన్న పడవలో తప్పించుకుంటాడు. పై తో పాటు ఒక బెంగాల్ టైగర్, ఒక కోతి, ఒక జీబ్రా మరియు ఒక హైనాలతో తన జర్నీ ఎలా సాగింది అనే కథాంశంతో ఈ చిత్రం రూపొందింది. పాండిచ్చేరికి చెందిన పై పటేల్ అనే అబ్బాయి, రిచర్డ్ పార్కర్ అనే పులితో కలిసి దాదాపు 227 రోజులు పసిఫిక్ మహా సముద్రంలో ప్రయాణించాల్సి వస్తుంది. పై సాగించిన సాహసోపేత ప్రయాణమే ఈ చిత్రం. ఢిల్లీకి చెందిన సూరజ్ శర్మ ప్రధాన పాత్ర పోషించాడు. మిగతా పాత్రల్లో ఇర్ఫాన్ ఖాన్, టబు, ఆదిల్ హుస్సేన్ కనిపిస్తారు. ఇందులో కర్నాటక గాయని బాంబే జయశ్రీ పాటలు పాడారు.

ఓడ మునగటంతో ఓ కుర్రవాడు వచ్చి లైఫ్ బోట్‌లో పడతాడు అనగానే ఆ విపత్తు పాఠకుడికి వచ్చి పడుతుంది. ఇలా, ఒక్కొక్క కథలో ఒక బతుకు. ఒక్కో బతుకులో చూసే వింత ప్రదేశాలూ, మనుషులూ, జీవులూ, అనుబంధాలూ, ఏడుపులూ, నవ్వులూ ఓహ్! కథ చదివినప్పుడు నిర్మితమైన ఊహలు చెక్కు చెదరవు. వాటిని ఎవరూ కూల్చలేరు. ఊహలో దృశ్యాలు మాత్రమే

ఈ నవలకు (2002లో) మ్యాన్ బుకర్ ప్రైజ్ రావటంతో, ప్రపంచమంతటా సాహితీ ప్రియులు ఎగబడి చదివారు. చదివిన ప్రతీ వారూ, సుదీర్ఘకాలం(227 రోజులు) తాము సముద్రంలో ఉండిపోయినట్లు భావిస్తారు. ఇదొక అపురూపమయిన అనుభవం. ఈ నవలను సినిమాగా తీస్తున్నారని వార్త రాగానే, పాఠకులు తమ ఊహ మీద దాడి జరుగుతుందన్నారు. ఈ భయం పాఠకులకే కాదు, కొన్నిసార్లు రచయితలకు కూడా వుంటుంది. తమ కథల్నీ, నవలల్నీ సిని మా లుగా తీశాక, వాటిని చూసి గ ం డె లు బాదుకున్న

రచయితలు ప్రపంచమంతటా వున్నారు. ఆ మధ్య ఇంతే ప్రసిద్ధమయిన నవల గాడ్ ఆఫ్ స్మాల్ థింగ్స్‌ను సినిమా తీస్తామని వచ్చినప్పుడు, ఆ నవల రాసిన అరుంధతీ రాయ్ ముందుగానే భయపడి పోయారు. నా నవల దురాక్రమణకు గురవటానికి నేను అనుమతించను అని తెగేసి చెప్పేశారు.

కానీ యాన్ మార్టెల్ అలా కాదు. లైఫ్ ఆఫ్ పై ను సినిమాగా తీయటానికి అనువుతించారు. తీస్తానని ముందు కొచ్చిన దర్శకుడు అంగ్ లీ. ఆయన సామాన్యుడు కాదు. సృజనకు మారు పేరు. దృశ్యాల

అంతే. అది సినిమాగా సాక్షాత్కరించింది.

మామూలు కళ్ళతో చూస్తే, ఈ కథను మూడు ముక్కల్లో చెప్పేయవచ్చు: ఓడ మునక, లైఫ్ బోట్‌లో కుర్రాడు, పులి సహయానం, సురక్షితంగా ఒడ్డుకు చేరటం. అందుకే, ఈ సినిమా చూడటానికి అదనంగా నేత్రాలు కావాలి. (ఎలాగూ త్రీ-డీ సినిమా కదా, చూడటానికి అదనంగా రెండు కళ్ళు పైన తగిలించుకోవాలను కోండి!) అవి అంతర్నేత్రాలు. మానవోద్వేగాలను వాటితోనే చూడగలం. ప్రమాదంలో చిక్కుకుని పరిహాసాలాడటమూ, బతుక్కీ చావుకీ మధ్య సరిహద్దును చెరిపేయటమూ, పెనుకోపంలో చిరుజాలిని ప్రకటించటమూ- మామూలు కళ్ళు చాలవు.ఫీలింగ్స్ కథను నడపవు, కథే ఫీలింగ్స్‌ను నడువుతుం టుంది.



కాదు, శబ్దాలూ, వాసనలు, స్పర్శలూ, రుచులూ వుంటాయి. అందుకే, చదివేసిన కథనే, తెరమీద కొత్తగా చూడాలంటే, ఎంతో కొంత అభద్రత. ఊహ కూలుతుందేమోనన్న భయం.

కానీ లైఫ్ ఆఫ్ పై (ఇంగ్లీషు) చిత్రం ఆ భయం మొత్తాన్ని తీసివేసింది. ఇది ముందు నవల. రాసింది యాన్ మార్టిల్.



Movie : Life of Pi

Directed by	:	Ang Lee
Produced by	;	Gil Netter, Ang Lee David Womark
Screenplay by	:	David Magee
Based on	:	Life of Pi by Yann Martel
Starring	:	Suraj Sharma Irrfan Khan Tabu Rafe Spall Gérard Depardieu
Music by	:	Mychael Danna
Cinematography	:	Claudio Miranda
Edited by	:	Tim Squyres
Production company	:	Fox 2000 Pictures
Distributed by		20th Century
Running time	:	127 minutes[2]
Budget	:	$120 million[8]
Box office	:	$609 million[8]

పరంపరలో అప్పుడే పెనువేగం- అంతలోనే ప్రశాంతత వుంటాయి. ఎప్పుడూ చూడని వింతా, ఎంతో పరిచితమైన చింతా పక్కపక్కనే కదులుతుంటాయి. దశాబ్దం క్రితం ఆయన తీసిన క్రౌచింగ్ టైగర్, హిడెన్ డ్రాగన్‌కు అన్ని దేశాల ప్రేక్షకులనుంచి ప్రశంసలు వచ్చాయి. మార్షల్ ఆర్ట్స్ ను పతాక స్థాయిలో చూపిస్తారాయన. గురు,శిష్య సంబంధానికి ఇదే చిత్రంలో కొత్త భాష్యం చెబుతారు. అంతటి మహా కళాకారుడి చేతికి లైఫ్ ఆఫ్ పై చిక్కింది.నేను సినిమాలను వెతుక్కోను. నా సినిమాలే నన్ను వెతుక్కుంటాయి. అంటారా యన. నిజమే. లైఫ్ ఆఫ్ ఆఫ్ పై లీని వెతుక్కుంది. సాహసాన్నీ, తత్వాన్నీ- పడుగూ, పేకల్లా పేనుకుంటూ వెళ్ళిపో యాడు రచయిత. అదే లీ కోరుకునేది.





మేధస్సును గురించి గొప్పగా చెబుతుంటారు అందరూ. కాని మానవ జీవితాన్ని నడిపించేది అదృష్టమే కాని మేధస్సు కానేకాదు. -సి.సి.రో



డాక్టరు కాబోయి యాక్టరయ్యా'ననడం సినిమానటులకు నాలుక చివరుండే నానుడి. దీనికి కొద్ది దగ్గరలో డాక్టర్ కాబోయి కెమరామన్ అయినవాడు పి.జి.విందా. ఫిల్మాటోగ్రఫీలో పట్టాపొంది మధు అంబట్ వద్ద అసిస్టెంట్ కెమరామన్‌గా పనిచేశాడు. ఆ తర్వాత కొన్ని డాక్యుమెంటరీలు, యాడ్ ఫిలింలూ తీసి, 'గ్రహణం'తో పరిశ్రమ కంట్లో పడ్డాడు. 'నందనవనం 120 కి.మీ.', 'అనుమానాస్పదం', 'అష్టాచెమ్మా', 'వినాయకుడు' లాంటి డజను చిత్రాలకు ఛాయాగ్రాహకుడిగా పనిచేశాడు. చిల్డ్రన్స్ ఫిలిమ్ 'లోటస్ పాండ్'తో డైరెక్టరుగా మారాడు. తన అందమైన అనుభవాల రీలుని కెమరాకన్నులో సెట్ చేసి 'హ్యాపీడేస్' రూపంలో మనకు చూపబోతున్నాడిలా.



డాక్టర్ కావాలనుకుని కెమెరామెన్ అయ్యా

–పి.జి.విందా

కౌమార, యవ్వన దశలతో పోలిస్తే నా మనసుపై గాఢమైన ముద్ర వేసింది మాత్రం బాల్యమే. అప్పటి అనుభవసారమే జీవితంలో సరైన దిశగా అడుగులు వేయడానికి దిక్సూచిలా పనిచేసింది. ఆ అందమైన బాల్యం తాలూకూ జ్ఞాపకాలన్నీ ఇప్పటికీ తడి తడిగా, తాజాగా పరిమళిస్తూనే ఉన్నాయి. మహబూబ్‌నగర్ జిల్లా, నాగర్‌కర్నూల్‌కు సమీపంలో ఉన్న 'పాలెం' మా ఊరు. స్థానికంగా వెంకటేశ్వరుడి గుడి ఉండడంతో 'దేవుని పాలెం'గా ప్రసిద్ధి. వ్యవసాయక కుటుంబం కావడంతో పాడిపంటలతో మమేకమై గడిచిన బాల్యం నాది. పొలం పనులతో పాటు, పితికిన పాలను ఇంటింటికి వెళ్లి పోసి వచ్చేవాణ్ణి. ఇన్ని పనులు చేస్తూ కూడా చదువులో క్లాస్ ఫస్ట్ అంటే మాటలు కాదు కదా. అంచేతే సెవెన్త్ పూర్తవగానే ఏ.పి. రెసిడెన్షియల్ సీటు దానంతకదే నన్ను వెదుక్కుంటూ వచ్చింది.

బాల వైద్యశిఖామణిగా...

నాన్న అప్పుడప్పుడు నాటు వైద్యం



చేస్తుండేవాడు. తేలు కుట్టినా, గాలి సోకినా జనం ఆయన దగ్గరకు వచ్చి మంత్రం వేయించుకునేవాళ్లు. ఒకసారి నాన్న ఊర్లో లేనప్పుడు ఒకావిడ కడుపునెప్పితో బాధపడుతూ వచ్చింది. అప్పటికే సైన్స్ ప్రకారంగా ఉప్పు, చక్కెర కలిపిన నీటిని తాగిస్తే కొంత ఉపశమనం కల్గుతుందని కనిపెట్టాను. ఆవిడ ముందే కాస్త ఉప్పుని చేతిలోకి తీసుకుని నా కొచ్చిన భాస్కర శతకం శ్లోకాల్ని రెప్పలు అల్లాడించి చదువుతూ మంత్రించినట్టు ఫోజు కొట్టాను. ఆమె నిజంగానే మంత్రం చదువుతున్నానని అనుకుంది. శ్లోకం చదివేసి నీటిలో ఆ ఉప్పుని, చక్కెరను కలిపి తాగించాను. ఆవిడ కొద్దిసేపట్లోనే తేరుకుని 'నీ కడుపు సల్లగుండా, తగ్గిందయ్యా' అని దీవించి వెళ్లింది. అలా బాలవైద్య శిఖామణిగా వెలిగిపోయా. చేపల వేట కూడా యమ సరదాగా ఉండేది మొదట్లో. ఒకసారి బురద కుంటలో దిగి చేపనుకొని పాముని పట్టుకున్నాను. అంతే! ఆ దెబ్బతో మళ్లీ ఎప్పుడూ చేపల జోలికి వెళ్లే లేదు. మొహర్రం వచ్చినప్పుడు అలాయ్ మధ్యలో కాల్చడానికి తొట్టిగ్యాంగుతో కలిసి కర్రమొద్దుల్ని దొంగిలించి తెచ్చేవాణ్ణి. ఆ మర్రోజు ఆ ఇంటివాళ్లతో తిట్లు మామూలే.

అడ్వంచర్ బుర్రలే...

బీచుపల్లి ఏ.పి. రెసిడెన్షియల్ గురుకుల పాఠశాలలో చదివేరోజుల్లో నేను చేసిందంతా అడ్వంచరే. మా హాస్టల్ పక్కనే కృష్ణానది ప్రవహించేది. చుట్టూతా చిట్టడివి. అడవి మధ్యలో కలువల కొలనుండేది (నా 'లోటస్ పాండ్' సినిమాకు ప్రేరణ). వనవాసంలో తిరిగే రామ, లక్ష్మణ, ఆంజనేయుల్లా మాకు మేమే ఊహించుకుని ధనుర్బాణాలతో సంచరించేవాళ్లం. వెదురు బద్దలతో ధనుస్సు, బాణాలూ తయారుచేసుకునేవాళ్లం. ఒకసారి గురిచూసి నా (రామ) బాణంతో ఒక పావురాన్ని కింద పడగొట్టేశాను. తర్వాత దాని బాధ చూసి చాలా జాలేసింది. పావురాన్ని హాస్టల్‌కి తీసుకొచ్చి ప్రథమ చికిత్స చేశాం. దాన్ని మా దగ్గరే ఉంచుకుని రోజూ గింజలు వేస్తూ, నీరు తాగిస్తూ అది కోలుకునేలా చేశాం. స్టడీ అవర్స్‌లో ఎవడైనా చదువుతూ చదువుతూ కునికాడంటే చాలు వాడికి నా దగ్గరున్న రంగుల్తో మీసాలు పెట్టేవాణ్ణి. మీసాలు ఎవడికైతే ఉన్నాయో వాడు పడుకున్నట్టు లెక్క. మీసాలరాయుళ్లను చూడగానే టీచర్ బెత్తానికి పని చెప్పేవాడు.

డిగ్రీ అయ్యాక సరాసరి హైద్రాబాద్ వచ్చేసి జెఎన్‌టియు ఫిలిం ఆటోగ్రఫీ కోర్సులో చేరిపోయాను. చివరి సంవత్సరంలో ప్రముఖ ఛాయాగ్రాహకుడు మధు అంబట్ వద్ద అసిస్టెంట్ ఫోటోగ్రాఫర్‌గా ('లజ్జ' హిందీ సినిమాకి) అవకాశం రావడం, తర్వాత నా మిత్రుడు అల్‌తాఫ్ ద్వారా మోహనకృష్ణ ఇంద్రగంటి పరిచయం, 'గ్రహణం' సినిమాకి తొలిసారిగా కెమెరామన్‌గా చేయడం ... ఆ మధ్య చిల్డ్రన్ ఫిలిం 'లోటస్ పాండ్'తో దర్శకుడిగా మారడం ... ఏం చేసినా అన్నీ తెరవెనకే ఉండి చేశాను. ఇప్పుడు నా 'హ్యాపీ డేస్' పంచుకోడానికి మాత్రం ఇలా మీ ముందుకు వచ్చాను.

ఎంకిపెల్లి సుబ్బి చావుకు...



నిజానికి పొట్టేళ్ల దెబ్బకు ఫోటోగ్రఫీపై ఏవగింపు కలగాలి కానీ రివర్స్‌గా కెమెరాపై మోజు పెరిగింది నాలో. చిత్రలేఖనానికీ, శిల్పకళకీ, ఫోటోగ్రఫీకీ అంతర్లీనంగా ఏదో అవినాభావసంబంధం ఉందనిపించేది. మా స్కూల్లో తెప్పించే హిందూ పేపర్‌లో ఎం.ఎఫ్. హుస్సేన్, జెమినీరాయ్, అర్పితా రాయ్ లాంటి చిత్రకారుల గురించి చదువుతున్నప్పుడు మాత్రం జీవితంలో ఏదో సాధించాలనే పట్టుదల అంతర్లీనంగా బలపడుతూ ఉండేది. పాలెం వెళ్లినప్పుడల్లా నా మిత్రుడు రాధాకృష్ణన్ (ఆనంద్, గోదావరి చిత్రాల మ్యూజిక్ ఫేం) కలిసేవాడు.

పాపార్జునరావు అనే ఆయన మా డ్రాయింగ్ టీచర్. తనకు ఫోటోగ్రఫీ హాబీ. స్కూల్లోనే ఒక డార్క్‌రూం కూడా ఏర్పాటు చేసుకున్నాడు. రకరకాల పక్షులను, ఉడతలను, పూలను, మేఘాలను, కృష్ణానదిని ... కంటికి ఏవి కనిపించినా వదలకుండా తన కెమెరాలో బంధించేవాడు. ఒకసారి రెండు పొటేళ్లు గాల్లో ఎగురుతూ ఢీ కొట్టుకునే ఫోటో తీయాలని నిశ్చయించుకుని, పొట్టేళ్లని వెతికి తెమ్మని మాకు పురమాయించాడు. ఇద్దరం వెళ్లి అతి కష్టం మీద ఒక గొర్రెల మందలో జొరబడి పొట్టేళ్ల కొమ్ముల్ని గట్టిగా పట్టుకుని ఈడ్చుకొచ్చాం. తెచ్చాం సరే, అవి రెండూ గాల్లోకి ఎగిరి ఒకదానికొకటి ఢీ కొట్టుకోడం ఎలా? ఎట్లయినా వాటిని గాల్లోకి ఎగిరించి ఢీ కొట్టించాలనే పట్టుదల మాది.

ఆలోచించి చించి వాటి తోకల్లేపి ముల్లు గుచ్చాం. మా సారువాడు అవి ఎప్పుడు గాల్లోకి లేచి ఢీ కొట్టుకుంటాయా అని ఊపిరి బిగబట్టి కెమెరాతో రెడీగా ఉన్నాడు. అవేమో ముల్లు దిగగానే బాధతో 'మే' అంటూ కొద్దిగా కదులుతున్నాయి తప్పించి గాల్లోకి ఎగరడం లేదు.

మొదట్లో పిల్లకాయల ఆటలనుకుని సహకరించాయి గాని, తోకలేపి ముల్లు గుచ్చేసరికి గుర్రుమన్నాయ్. 'ఎక్కడ కుమ్మితే దిమ్మతిరిగి మనుషుల మైండ్ బ్లాక్ అవుద్దో' వాటికి బాగా తెలిసినట్టుంది. గురిచూసి గుప్పించి ఫెడేల్మనిపించి ఆ పట్టపగలే మా ఇద్దరికీ చుక్కలు చూపించి రెప్పపాటులో మాయమయ్యాయి. ఇంకేముంది? సీన్ కట్ చేస్తే – కెవ్వుకేక!

డాక్టరు కావాలనుకున్నా

నిజానికి పొట్టేళ్ల దెబ్బకు ఫోటోగ్రఫీపై ఏవగింపు కలగాలి కానీ రివర్స్‌గా కెమెరాపై మోజు పెరిగింది నాలో. చిత్రలేఖనానికీ, శిల్పకళకీ, ఫోటోగ్రఫీకీ అంతర్లీనంగా ఏదో అవినాభావసంబంధం ఉందనిపించేది. మా స్కూల్లో తెప్పించే హిందూ పేపర్‌లో ఎం.ఎఫ్. హుస్సేన్, జెమినీరాయ్, అర్పితా రాయ్



లాంటి చిత్రకారుల గురించి చదువుతున్నప్పుడు మాత్రం జీవితంలో ఏదో సాధించాలనే పట్టుదల అంతర్లీనంగా బలపడుతూ ఉండేది. పాలెం వెళ్లినప్పుడల్లా నా మిత్రుడు రాధాకృష్ణన్ (ఆనంద్, గోదావరి చిత్రాల మ్యూజిక్ ఫేం) కలిసేవాడు. ఇద్దరం ఒక ప్లేగ్రౌండులో కూర్చుని అప్పటివరకూ విడివిడిగా మేం కన్న కలలన్నీ ఒకదగ్గర పోగేసి చర్చించుకునేవాళ్లం.

మా మాటలు వినే మిగతా ఫ్రెండ్స్ మాకేదో పిచ్చి పట్టిందని ఎగతాళిగా నవ్వుకునేవాళ్లు. ఇంటర్మీడియట్ పాలెంలోనే చదివి డాక్టర్ అయిపోవాలని ఎం.సెట్. కూడా రాశాను. మెడిసిన్‌లో సీటు రాకపోవడంతో కర్నూల్ వెళ్లి సిల్వర్‌జూబ్లీ రెసిడెన్షియల్ డిగ్రీ కాలేజీలో చేరిపోయా. అక్కడ సినిమాలకు కొదవలేదు. సమయం దొరికితే చెక్కేసేవాళ్లం. ఒకసారి రెండో ఆట చూసి వచ్చి హాస్టల్ గేటు దూకబోతుంటే మా ప్రిన్స్‌పాల్ కాచుకుని ఉన్నాడు. నా లక్కేంటంటే ఆ మర్రోజే వాళ్ల అమ్మాయి పెళ్లి కాబట్టి రెండు చీవాట్లతో సరిపెట్టి వదిలేయడం.

తెలుసుకోండి'లా'

గృహహింస చట్టం పరిధులు



ప్ర: 2008 సంవత్సంలో పెద్దల సమక్షంలో మా బంధువైన ఒక వ్యక్తితో నా వివాహము జరిగినది. 6 నెలల తరువాత మా ఇద్దరిమధ్య కొంత భేదాభ్రిపాయం రావడంతో నన్ను మా వుట్టింటికి పంపించాడు. తరువాత అతను ఎక్కడో వేరే పెళ్లి చేసుకున్నాడని తెలిసింది. నాకు నా భర్త చేసిన మోసాన్ని వివరిస్తూ ఒక న్యాయవాది ద్వారా గృహహింస చట్టం క్రింద 2009లో వేసిన కేసులో ఇంతవరకు నాకు ఎలాంటి మనోవర్తిగాని, ఉండడానికి నివాసము గాని లభించలేదు. దీనితో నేను కృంగిపోయి ప్రతివారిని సలహ అడుగుతున్నాను. ఇప్పటివరకు నలుగురు న్యాయవాదులను సంప్రదించాను. ప్రతీచోటా అందరికీ అడిగినంత డబ్బులు ఇచ్చుకుంటూ వస్తున్నాను. ఇదేమిటి అని అడుగగా నీయొక్క ఈ.గ.ఇ లో నివాసము అడుగలేదు అని కొంత, తాత్కాలిక మనోవర్తి అడగలేదు అని, నీకు ఏమి రావు అని కొంత... ఇలా రకరకాలుగా చెప్పుచున్నారు. అయితే మా అత్తమామల సొంత ఇల్లు ఉంది. ఆ ఇంట్లో నివాసం ఉండడానికి నేను ఎలాంటి చర్య తీసుకోవచ్చు? ఈ విషయంలో నా పరిధులేమిటి? వివరించండి.

–నళిని, రాజమండ్రి

జ: మీ పెళ్ళి పెద్దల ద్వారా జరిగినదా లేదా ప్రేమపెళ్ళి చేసుకున్నారా అన్నది ముఖ్యం కాదు. పెళ్ళి జరిగినదా లేదా అనేదే ముఖ్యం. దీనికి గల అధారాలు, సాక్ష్యాలు ఉన్నాయా? లేవా? అన్నది మాత్రమే ముఖ్యం. గృహహింస చట్టం రాకముందే విడిపోనప్పటికీ ఈ చట్టం కింద భరణం పొందే అధికారం ఉందని కోర్టు పేర్కొంది. ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు

> **ఢిల్లీకి చెందిన ఒక జంటకు సంబంధించిన వైవాహిక కేసును పరిష్కరిస్తు జస్టిస్ అల్తావాస్ కబీర్, జస్టిస్ జె.చలమేశ్వర్‌లతో కూడిన ధర్మాసనం ఈ మేరకు రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.**

రూలింగ్ ఇచ్చింది. అదే విధముగా భర్త నుంచి విడిపోయిన భార్యకు భర్త ఇంట్లో ఉండే హక్కు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అదే విధముగా భార్యకు దీని కింద రక్షణ లభిస్తుంది. ఈ మేరకు డీల్లి హైకోర్టు వాదన సబబే అని పేర్కొంది.



అదే విధముగా భార్యకు తన నివాసంలోని గణనీయ భాగాన్ని కేటాయించల్సిన బాధ్యత భర్తపై ఉంటుందని వివరించింది. వి.డి. భానోత్ భార్య సవితా 2006 నవంబర్ 29న గృహహింస నిరోధక చట్టంలోని సెక్షన్ 12 కింద మేజిస్ట్రేట్ ఎదుట ఒక పిటీషన్ దాఖాలు చేశారు. దీంతో భావో త్ నివాసంలోని మొద టి అంతస్తులో ఉండేందుకు వీలు కల్పిం చాలని మేజిస్ట్రేట్ అదేశించారు. దాని ఆధారముగానైనా సరే పెండింగ్‌లో వున్న డి.వి.సి అనగా గృాఎహహింస నిరోధక చట్టం గల కేసులో తాత్కాలికమైన పీటిషన్స్ మూడు. ఒకటి ఖ్టిటజీర్ఖుచ్జీఖ్బుఛ్చి. రెండవది పోలీసు రక్షణ. మూడవది మీ యొక్క అత్తమామల ఆస్తి అనగా ఇంట్లో ఉండటానికి వసతి అని మూడు పిటిషన్స్ వేసి న్యాయస్థానమునకు నమ్మదగు విధముగా చెప్పి కొర్టు ద్వారా ఆర్డర్స్ తీసుకొని వెళ్ళగలరు. అలాంటి అర్డర్స్ లేకుండా చట్ట విరుద్ధమైన పనులు చేయరాదు. కావున మీరు నేను చెప్పినట్టు 3 పిటిషన్స్ ద్వారా అర్డర్స్ తీసుకొని నచో మీ భర్త ఎక్కడ వున్నా, తప్పక న్యాయము జరుగును. అదేవిధముగా మీ భర్త రెండవ పెళ్ళి చేసుకొనినట్లు అధారాలు ఉంటే మాత్రమే కేసు పెట్టగలరు. అధారాలు లేకుండా కేసు పెట్టవద్దు.

ప్ర: 2006లో ఒక వ్యక్తి తో వివాహేతర సంబంధం ద్వారా ఒక బాబుకు తల్లినయినాను. అతను నన్ను పెండ్లి చేసుకుంటానని చెప్పి మోసం చేసినాడు. అతనికి అంతకు ముందు హైదరాబాద్‌లోని ఒక అమ్మాయితో పెద్దల సమక్షములో పెండ్లి అయినట్లు, అతనికి ముగ్గురు కొడుకులు కూడా ఉన్నారని తెలసినది. నేను మోసపోయానని గమనించిన వెంటనే... మా దగ్గరలోని పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినాను. కానీ, ప్రయోజనం లేకపోయినది. దీనికి కారణం అతనికి డబ్బు, రాజకీయం అండగా ఉన్నాయి. ప్రస్తుతం నా పిల్లవాన్ని పోషించడం చాలా కష్టంగా ఉన్నది. ఇక్కడ పెద్దలు కూడా నాకు ఎలాంటి న్యాయం చేయడం లేదు, అదేమి అనగా నీవు వివాహేతర సంబంధం ద్వారా పిల్లవాన్ని కనడం నేరం. అతనికి ముందుగా పెళ్ళి అయినట్లు విచారణ చేయకుండా ఎలా ఈ పని చేసినావు అని నన్నే తిట్టుచున్నారు. దీనికి న్యాయ పరిష్కారం చెప్పగలరు.

– రేవతి, నల్లగొండ జిల్లా

జ: ఇలా చాలామంది మోసపోవడం తరువాత బాధపడడం, అనేక రకములుగా జరుగుచున్నవి. దీనికి కారణం అమ్మాయి తొందరప డటం, అదే విధంగా ఇలా మోసగాళ్ళకు బుద్ధి చెప్పలేకపోవడం. అలాగే మన చట్టాలు మన కు సహకరించకపోవడం. ఇలా అనేక రకములుగా అడవాళ్ళు మోసపోవడం జరుగుచున్న ది. అయిన మీరు అధైర్యపడకుండా ధైర్యంగా మీదగ్గరలోని జిల్లా శిశు సంక్షేమ శాఖ ఏజెన్సీ ద్వారాగాని లేక నేరుగా మీ దగ్గరలో కోర్టులో ని ఉచిత న్యాయసేవా కేంద్రములో గాని సంప్రదించి మోసపూరితమైన కేసు (క్రిమినల్) పెట్టుచూ సెక్షన్ 125 క్రిమినల్ ప్రొసీడింగ్ రూల్స్‌లోని సబ్‌సెక్షన్ (బి) క్రింద వివాహమై నా, కాకున్నా... స్వయం పోషణ చేసుకో లేని, మైన రుగా ఉన్న తన సక్రమ లేక అక్రమ బిడ్డకు, అక్రమ సంబంధ మైన... అనగా తల్లికి బిడ్డకు నెల పోషణ, రక్షణ, నివాసం కోసం భరణ పోషణ అనగా నెలసరి రేటు చొప్పున మెజి స్ట్రేటు ఉత్తరువు నీయవచ్చు.

లక్కీ నంబర్

అనుకున్న పనుల్లో ఆటంకం

నా పేరు ఎమ్. మహేష్. డేట్ ఆఫ్ బర్త్ 8-5-1988. చదువులో ఏకాగ్రతలేదు. చదువుసాగడంలేదు. ఏదీ కూడా కలిసిరావడంలేదు. నాకు సరైన మార్గం చూపించండి.

మహేష్, హైదరాబాద్

మహేష్ అనే పేరులో 6, 3 అనే సంఖ్యులు ఉన్నాయి. అందువలన జీవితం ఆరు మూడు అవుతున్నది. అంటే రెండూ కూడా విధ్వంసం నంబర్లే. మీ పేరులో మహేష్‌కు ముందు ఎమ్ అనే ఇనీషియల్‌ను చేరిస్తే 31వ నంబర్ వస్తుంది. దీనిని డెత్ నంబర్ అని అంటారు. అందుకని మీరు మీ పేరును ఇక నుండి **MAAHESH** గా మార్చుకుని వాడుకోండి. ఈ పేరులో అత్యంత ప్రభావం గల 24 నంబర్ చేర్చడం జరిగింది. దీనికి జతగా ఇంటిపేరులోని ఇనీషియల్ ఎమ్ కూడా పేరుకుముందు వాడుకోవచ్చు. దాని వలన 28వ నంబర్ వస్తుంది. 6,7 మీ అదృష్ట సంఖ్యలు. ఇలా మార్చుకుంటే మీరు కోరుకున్న విజయాలు మీ తలుపు తడతాయి. ఉన్నత విద్యావంతులు కాగలరు.

★★★

నా పేరు మోకిలి రాజు. పుట్టిన తేదీ 8-1-1975. నేను ఎంతగా కష్టపడినా సరైన ఫలితం ఉండటంలేదు. నా మానసిక ఆరోగ్యం సరిగాలేదు. అన్నీ సమస్యలే. నాకు దయచేసి ఏదైనా మార్గం చూపించగలరు.

మోకిలి రాజు హుజూరాబాద్

మోకిలి రాజు అనే పేరులో బ్లాస్టింగ్ నంబర్ ఉంది. అది వ్యతిరేక ప్రభావం చూపే సంఖ్య. సంఖ్యాశాస్త్రం ప్రకారం దాని ఫలితం చాలా తీవ్రంగా ఉంటుంది. మీరు మీ పేరును **MOKILLE RAZU** గా 41 రోజులు 41 సార్లు 5 కోర్సులుగా రాసుకోండి. 2,5 మీ అదృష్ట సంఖ్యులు. ఇక నుండి మీరు ఎక్కడ రాసినా ఇలానే రాసుకోండి. మీ జీవితం అంతా అదృష్టదాయకంగా సాగుతుంది. మీ మానసిక అనారోగ్యం కూడా కుదటపడుతుంది. ఆర్థికంగా నిలదొక్కుకుంటారు.

★★★

నా పుట్టిన తేదీ 4-3-1975. నా పేరు సతీష్. చేస్తున్న ఉద్యోగంలో ఎదుగుదల లేదు. అన్నీ కూడా రివర్స్‌గా జరుగుతున్నాయి. అనుకున్నది ఒకటి అయింది మరొకటి అన్నట్టుగా ఉంది. ఏ పనీ కూడా సవ్యంగా సాగడంలేదు. అన్నీ సమస్యల మయం. సరైన మార్గం చూపించండి.

సతీష్, నిజామాబాద్

సతీష్ అనే మీ పేరులో రివర్స్ నంబర్ 12 ఉంది. అందువలనే మీకు అలా జరుగుతోంది. ఇక నుండి మీ పేరును **SATTISH** అని 21 సార్లు 10 కోర్సులుగా రాసుకోండి. 3,7 మీ లక్కీనంబర్లు. ఇలాచేస్తే మీ జీవితం అంతా సుఖమయంగా సాగుతుంది. మీరు అనుకున్న పనులు...మీ ధ్యేయం నెరవేరుతాయి. కష్టాలన్నీ కడతేరుతాయి. జీవితంలో రెండవ అధ్యాయాన్ని చవిచూస్తారు.

★★★

నేను మహబూబ్‌నగర్‌లో స్టేట్ గవర్నమెంట్ ఉద్యోగిగా చేస్తున్నాను. నా పేరు సి సాంబమూర్తి. డేట్ ఆఫ్ బర్త్ 6-4-1953. చిన్నప్పటి నుండి నాకు ఆర్థిక ఇబ్బందులే. సంతానం కూడా లేదు. చేస్తున్న ఉద్యోగంలో ప్రమోషన్ లాంటివి కూడా లేవు. వెంటవెంటనే రకరకాల జబ్బులు వచ్చి కోలుకోలేనివిధంగా జీవితం తయారయింది. క్రమంగా జ్ఞాపకశక్తి తగ్గిపోతోంది. ఆఫీసులో కూడా ఇతర ఉద్యోగస్తులతో ఇమడలేకపోతున్నాను. దగ్గరి బంధువులు మూర్తి అని...ఆఫీసులో సాంబమూర్తి అని పిలుస్తుంటారు.

సి. సాంబమూర్తి, మహబూబ్‌నగర్

మూర్తి అనే పేరులో 'ఆత్మబలిదానం' అనే 33వ నంబర్ ఉన్నది. మననుండి లాభం పొంది మనకు నష్టం కలిగించే నంబర్ అది. దీని ప్రభావం వలన మీ వద్ద డబ్బులు తీసుకున్నవాళ్లు తిరిగి మీకు ఇచ్చే పరిస్థితి ఉండదు. పైగా మీకు ఇతరులు డబ్బు ఇస్తే...విపరీతమైన ఒత్తిడిచేసి తీసుకుంటుంటారు. మీ మొత్తం సి. సాంబశివరావు అనే పేరులో "బ్రాడింగ్ ఓవర్ ది లాసెస్" అనే ప్రభావం చూపే 45వ నంబర్ ఉంది. దాని చెడు ప్రభావం వలనే మీకు అన్నీ అలా జరుగుతున్నాయి. మీ సంతకంలో కూడా ఒవెల్స్1 కాన్సొనెంట్స్ 6 ఉన్నాయి. వీటిని విధ్వంసకరమైన జంట అని అంటారు. ఆ జంట నంబర్ల వలనే మీరు అనారోగ్యంపాలవుతున్నారు. మీకు లాస్ ఆఫ్ మెమొరీ కూడా దాని ప్రభావం వలనే. అందుకనే మీరు ఇక నుండి **SAMBBAMURRTHI** గా మీ పేరును రాసుకోండి. దానికి 37 అనే ప్రభావవంతమైన నంబర్‌ను జతచేయడం జరిగింది. 4,1,5 మీ లక్కీనెంబర్లు. 37ను హై పొటెన్సీ నెంబర్ అంటారు. దీనివలన ఇంతకుముందు మీకు జరిగిన బ్యాడ్‌నెస్ అంతా కూడా తొలగిపోతుంది. మీరు సంపూర్ణ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతారు. అదృష్టవంతంగా సాగిపోతుంది.

★★★

నా పేరు చలపతిరావు. 2-3-1966 లో పుట్టాను. నాకు చేతనైతంతలో సాయం చేస్తూనే ఉంటాను. నాకు అంతా కూడా పనిగట్టుకుని అన్యాయం చేస్తున్నారు. తెలిసి నేను ఎవరికీ హాని చేయలేదు. చేసే ఉద్యోగంలో డెవలప్‌మెంట్స్ ఏమీ లేవు. నాతోటి వారంతా ఇలా వచ్చి అలా ఎదుగుతున్నారు. నేను మాత్రం చేరినప్పుడు ఏ స్థాయిలో ఉన్నానో ఇప్పుడు కూడా అదే స్థాయిలో కొనసాగుతున్నాను. ఇంట్లో కూడా అన్నీ సమస్యలే. తగిన సూచనలివ్వగలరు.

చలపతిరావు,నల్గొండ

చలపతి అనే పేరులో సంఖ్యాశాస్త్రం ప్రకారం చెడు ప్రభావం చూపించే నంబర్ 31 ఉంది. దీనిని డెత్ నెంబర్ అంటారు. ఆ నంబర్ ప్రభావం వలనే మీ జీవితం ఇలా ఒడిదుడుకులలో సాగుతోంది. అయితే మీరు ఇఇఏఅ ఔఅ్కఅఖీఫ్గిగా మీ పేరును మార్పుచేసుకుంటే దాని మొత్తం సంఖ్య 35 వస్తుంది. దాని ప్రభావం వలన ఇకముందు మీ జీవితంలో ముందుకు దూసుకెళతారు. ఇంట్లో సమస్యలు అన్నీ పరిష్కారం అయి ఆనం దంగా జీవిస్తారు. 2,8 మీ అదృష్ట సంఖ్యలు. మీరు చేసే సహాయ కార్యక్రమాలే మిమ్మల్ని నిలబెడతాయి. ఎన్ని కష్టాలొచ్చినా మీరు అనుకున్నది మా త్రం చేయండి.

అంతా నిన్ను అవమానిస్తున్నప్పుడు, వినయంగా వుండడం మంచిది కాదు. కానీ అందరూ నిన్ను ప్రశంసిస్తూన్నప్పుడు వినయంగా వుండడం మాత్రం చాలా అరుదయిన విషయం. -సెయింట్ బెర్నార్డ్

ముద్దుగుమ్మల యుద్ధం



బాలీవుడ్లో కంగనా రనౌత్ పెద్ద ఫైర్ బ్రాండ్. ఎవరిని ఎప్పుడు టార్గెట్ చేస్తుందో తెలియదు. కానీ ఎవరిని ఎంత మాటైనా అనేయగలదు. హృతిక్ రోషన్ లాంటి స్టార్ హీరోను పట్టుకుని ఆమె ఎన్నేసి మాటలందో తెలిసిందే. కొందరు ఆమెది కాన్ఫిడెన్స్ అంటారు.. ఇంకొందరు యారొగెన్స్ అంటారు. ఎవరు ఏమన్నా ఆమె పట్టించుకోదు. మాటల తూటాలు పేల్చుతూ ఉంటుంది. తాజాగా ఆమె టాప్ హీరోయిన్ ప్రియాంక చోప్రాను టార్గెట్ చేసుకుంది. హీరోయిన్లలో మరో కోణాన్ని బయటికి తీస్తున్న నేహా ధూపియా షోలో కంగనా ప్రియాంక చోప్రా మీద సంచలన వ్యాఖ్యలు చేసింది.



అమెరికన్ టీవీ షో క్వాంటికో ద్వారా సూపర్ పాపులరైన ప్రియాంక గురించి నేహా మాట్లాడుతూ.. ఇండియన్ హీరోయిన్ల స్థాయిని ఇంటర్నేషనల్ లెవెల్ కు తీసుకెళ్లిన ప్రియాంకకు ఎలాంటి అవార్డిస్తావు అని అడిగితే.. ఆమె ప్రపంచంలోనే అత్యుత్తమ దొంగ అనేసింది కంగనా. అంతే కాక ప్రియాంకది ఫేక్ స్మైల్ అని.. ఆమె నవ్వులో నిజాయితీ ఉండదని వ్యాఖ్యానించింది కంగనా. నిజానికి కంగనాకు.. ప్రియాంకకు మంచి ఫ్రెండ్షిప్పే ఉంది. వీళ్లిద్దరూ కలిసి ఫ్యాషన్ సినిమా కూడా చేశారు. అప్పటి నుంచి మంచి ఫ్రెండ్షిప్ మెయింటైన్ చేస్తున్నారు. రెండేళ్ల కిందట కంగనాకు ఉత్తమ జాతీయ నటిగా.. మేరీకోమ్ సినిమాకు జ్యూరీ పురస్కారం దక్కినపుడు ఇద్దరూ కలిసి పార్టీ కూడా ఇచ్చారు. మరి అంత మంచి బంధం ఉన్న ప్రియాంక గురించి కంగనా ఈ కామెంట్లు ఎందుకు చేసిందో.. ఏంటో మరి.

వివాదంలో ప్రియాంక చోప్రా:

బాలీవుడ్ నుంచి హాలీవుడ్ స్థాయికి వెళ్లి.. అక్కడ కూడా ప్రముఖ స్టార్ గా ఎదిగి అంతర్జాతీయ సెలబ్రిటీ స్టేటస్ అనుభవిస్తున్న నటి ప్రియాంక చోప్రా.. తాజాగా ఓ వివాదంలో చిక్కుకున్నారు. 'క్వాంటికో' టీవీ షో హాలీవుడ్ కు పరిచయమైన ఈ బ్యూటీ ఓ మ్యాగజైన్ కవర్ పేజీపై ప్రియాంక ఇచ్చిన పోజు వివాదాస్పదమవుతోంది. ట్రావెలర్ అనే మ్యాగజైన్ అరవ వార్షికోత్సవం సందర్భంగా అ పత్రిక ముఖచిత్రంపై ప్రియాంక ఇచ్చిన ఫోజు కాస్తా వివాదాస్పదం అవుతుంది. ఈ ముఖచిత్రం కోసం ప్రియాంక ధరించిన టీ షర్ట్ పై రాసి ఉన్న పదాలే వివాదానికి కేంద్రబిందువు అవుతున్నాయి. అమె టీషర్టుపై రెఫ్యూజీ (శరణార్థి), ఇమ్మిగ్రెంట్ (వలసవాది), ఔట్ సైడర్ (బయటి వ్యక్తి) అనే పదాలను కొట్టివేసి.. ట్రావెలర్ (ప్రయాణికుడు) అనే పదాన్ని వదిలేశారు. టీ షర్ట్ పై ఉన్న ఈ రాతలపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ రాతలు చాలా మొరటుగా ఉన్నాయని, బతకడం అనివార్యమై.. నిత్యం శరణార్థులుగా, వలసవాదులుగా ఇతరదేశాలను ఆశ్రయిస్తున్న వారిని తీవ్రంగా కించపరిచేలా ప్రియాంక పోజు ఉందని నెటిజన్లు మండిపడుతున్నారు. ప్రపంచంలోనే అత్యధిక పారితోషికం తీసుకొనే టీవీ నటి అయిన ప్రియాంకకు ఓ శరణార్థి బాధ ఎలా తెలుస్తుందని, అందుకే ఇంత మూర్ఖంగా, జాత్యాహంకార వ్యాఖ్యలతో కూడిన టీ షర్ట్ ధరించి ప్రియాంక పోజు ఇచ్చిందని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

కంగనా రనౌత్:

'క్వీన్', 'తను వెడ్స్ మనూ' రిటర్న్ సినిమాలతో ఎవరికి అందనంత ఎత్తుకు ఎదిగిపోయింది కంగనా రనౌత్. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమాలపై మొగ్గుచూపుతున్నఈ కర్లీ హెయిర్ బ్యూటీ.. మంచి స్టోరీ కోసం వెయిట్ చేస్తోందట. ఒకవైపు కథలు వింటూనే.. మరోవైపు హాట్ హాట్ ఫోటోషూట్లతో అదరగొడుతోంది. రీసెంట్‌గా జి క్యూ అనే మేగ జైన్ కోసం న్యూ లుక్‌లో కనిపించిన కంగనాను చూసి అదుర్స్ అంటున్నారు సినీజనాలు.

సినిమాల్లో ఎంత హాట్‌గా కనిపిస్తుందో.. ఫోటో షూట్లోనూ అంతే అట్రాక్ట్ చేస్తుంది కంగనా. అదిరిపోయే ఫోటోషూట్ చేసిన ఈ బాలీవుడ్ క్వీన్.. హాట్ లుక్‌లో ఎంట్రీ ఇచ్చి ఫ్యాన్స్‌కు గ్లామర్ ట్రీట్ ఇచ్చింది. ఈ అమ్మడు చేసిన ఫోటో షూట్‌లో కనీసం బ్రా కూడా వేసుకోలేదు అనిపిస్తుంది. ఉల్లి పొర లాంటి ఉండీ లేనట్లుగా ఉండే లింగరీ వేసుకొని దర్శనం ఇచ్చింది. ఒక్క పైభాగంలోనే కాదు కింద కూడా ఇలానే కనిపించింది.

ఈ ఫోటో షూట్ చూసిన జనాలు అమ్మడి అందాలకు ఫిదా అయిపోతున్నారు. దీంతో ఒక్కసారిగా హాట్ భంగిమలతో రెచ్చిపోతున్న కంగనాను చూసి బాలీవుడ్ జనాలు మైమరచిపోతున్నారు. బ్యూటీ అండ్ బ్రెయిన్ రెండూ పోటీపడితే అవుట్ పుట్ ఎక్స్‌ట్రార్డినరీగా ఉంటుందనడానికి కంగనానే లైవ్ ఎగ్జాంపుల్ అని సినీజనాలు మాట్లాడుకుంటున్నారు. మరి ఇటు యాక్టింగ్.. అటు గ్లామర్‌లో బాలీవుడ్‌ను ఏలుతున్న ఈ హిమాచల్ బ్యూటీకి.. ఫ్లాట్ కాకుండా ఎవరు ఉంటారు చెప్పండి..?

లక్ష్మీభాయ్‌గా:

ఈ చిత్రం కోసం ఆమెకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. కత్తి యుద్ధం, గుర్రపుస్వారీతో పాటు పలు విద్యలను నేర్పిస్తున్నారు. అందుకోసం జర్మనీ వెళ్లి గుర్రపుస్వారీపై ప్రత్యేక శిక్షణ తీసుకోనుంది. అక్కడవుండే రకరకాల జాతులకు చెందిన గుర్రాల మీద స్వారీ చేయడానికి ఈ భామ సిద్ధమవుతోంది. వివిధ జాతుల గుర్రాలూ, వాటి మచ్చిక విధానం, గాయాలైతే ప్రథమ చికిత్స అందించే పద్ధతులన్నీ జర్మనీలో నేర్పిస్తారు. పాత్రకు న్యాయం చేయాలంటే ఈ శ్రమ తప్పదంటోంది కంగనా. మార్చి నుంచి ఈ చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఇప్పటి నుంచే బరువు పెరుగుతోంది. తగిన దుస్తులు కూడా దగ్గరుండి మరీ సిద్ధం చేయించుకుంటోంది. సుమారు 20 రోజులపాటు జర్మనీలో ఉండి గుర్రపు స్వారీ, కత్తి సాములో మెలకులను, స్వారీ చేసేటవుడు గాయాలైతే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స, జాగ్రత్తలను గురించి కంగనా తెలుసుకోనుంది. ప్రస్తుతం కంగనా 'సిమ్రన్' చిత్రంలో నటిస్తూ బిజీబిజీగా ఉంటోంది.

చిత్ర దర్శకుడు కేతన్ మెహత దర్శకత్వంలో బాలీవుడ్ బ్యూటీ కంగనా రనౌత్ కాంబోలో తెరకెక్కుతున్న హిస్టారికల్ మూవీ 'రాణీ లక్ష్మీబాయ్'. వీరవనిత రాణి లక్ష్మీబాయ్ జీవితం ఆధారంగా రూపొందుతున్న ఈ చిత్రంలో కంగనా రనౌత్ టైటిల్ రోల్‌ను పోషిస్తోంది. భారత తొలి స్వాతంత్ర్య సంగ్రామంగా పేరొందిన 1857 సిపాయిల తిరుగుబాటు కాలం నాటి నేతల్లో ఒకరైన వీరనారి ఝాన్సీ రాణి పాత్రలో కంగనా నటిస్తోంది.

ఈ చిత్రం కోసం ఆమెకు ప్రత్యేక శిక్షణ ఇప్పిస్తున్నారు. కత్తి యుద్ధం, గుర్రపుస్వారీతో పాటు పలు విద్యలను నేర్పిస్తున్నారు. అందుకోసం జర్మనీ వెళ్లి గుర్రపుస్వారీపై ప్రత్యేక శిక్షణ తీసుకోనుంది. అక్కడవుండే రకరకాల జాతులకు చెందిన గుర్రాల మీద స్వారీ చేయడానికి ఈ భామ సిద్ధమవుతోంది. వివిధ జాతుల గుర్రాలూ, వాటి మచ్చిక విధానం, గాయాలైతే ప్రథమ చికిత్స అందించే పద్ధతులన్నీ జర్మనీలో నేర్పిస్తారు. పాత్రకు న్యాయం చేయాలంటే ఈ శ్రమ తప్పదంటోంది కంగనా. మార్చి నుంచి ఈ చిత్రీకరణ ప్రారంభం కానుంది. ఇందుకోసం ఇప్పటి నుంచే బరువు పెరుగుతోంది. తగిన దుస్తులు కూడా దగ్గరుండి మరీ సిద్ధం చేయించుకుంటోంది. సుమారు 20 రోజులపాటు జర్మనీలో ఉండి గుర్రపు స్వారీ, కత్తి సాములో మెలకులను, స్వారీ చేసేటవుడు గాయాలైతే తీసుకోవాల్సిన ప్రథమ చికిత్స, జాగ్రత్తలను గురించి కంగనా తెలుసుకోనుంది. ప్రస్తుతం కంగనా 'సిమ్రన్' చిత్రంలో నటిస్తూ బిజిబిజీగా ఉంటోంది.




సనాతన హిందూ ధర్మ పరిరక్షణకు నడుం బిగించారు శ్రీశ్రీశ్రీ త్రిదండి చినజీయర్ స్వామి. దళితులను గుడిలోకి తీసుకువెళ్ళారు. అతి శక్తిమంతమైన నారాయణ మంత్రం దాచుకోకుండా పంచిపెట్టారు.. పెద్ద జీయరు తన భూమినంతా దానం చేసి, స్వరాజ్యం కోసం పోరాడారు నిరతాగ్నిహోత్రంతో దేశమంతటా 108 శ్రీరామక్రతువులు చేశారు. భక్తులతో రామకోటి రాయించి, సమతా స్తూపాలను ప్రతిష్ఠించారు. మహానుభావులు ధర్మం కోసం కృషి చేశారు. వేదానికి అధ్యయన జ్యోతి... అంధులకు అక్షర కాంతి... గిరిజనులకు విద్యాక్రాంతి...భగవద్ రామానుజ, పెద్ద జీయర్ స్వాముల పరంపరకు జెండాపై కపిరాజు. మనకు తెలిసిన స్వామి మనలో ఒకడైన స్వామి కళ్ళతో పలకరిస్తారు చిరునవ్వుతో సాంత్వన కలిగిస్తారు. ఊరి పెరటిలో తులసి మొక్క సమాజంలోని సర్వరోగాలకూ నివారిణి! వీరికి 60 ఏళ్ళు వీరి పరంపరకు వెయ్యేళ్ళువీరి స్ఫూర్తి పదికాలాలు విరాజిల్లు.

ఆయన పూర్తిపేరు త్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి...తన ఆధ్యాత్మిక ప్రవచనాలతో ఎందరో భక్తులను సన్మార్గులుగా చేసిన వేద గురువు, ఉపదేశకుడు, శ్రీ వైష్ణవ ప్రముఖుడు. చిన్నజీయర్ షష్ట్యబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రత్యేక వ్యాసం..




సనాతన హిందూ పరిరక్షకుడు చిన్నజీయర్ స్వామి

జగదాచార్యులు శ్రీరామానుజాచార్య లోకానికి చేసిన ఉపకారానికి లోకం పక్షాన ఎంత చేసినా తక్కువేనని త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామీజీ అన్నారు. అయినప్పటికీ 216 అడుగుల ఎత్తుతో పంచలోహాలతో రామానుజాచార్య ఆశీనమూర్తి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఒకవైపు రామానుజాచార్య సహస్రాబ్ది ఉత్సవాలు, మరోవైపు స్వామీజీ 60వ పుట్టినరోజు ఉత్సవాల నేపథ్యంలో ఆయన నమస్తే తెలంగాణ ప్రతినిధికి ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు. చైనా సాంకేతిక నిపుణులు రామానుజాచార్యుల ఆశీన మూర్తిని నిర్మాణం చేస్తున్నారు. ఒక భారతీయ సంస్కర్త ఆలోచనాధార కలకాలం నిలిచి ఉండేలా సహస్రాబ్ది సందర్భంగా సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ప్రాంగణ నిర్మాణం వస్తున్నది. ప్రపంచానికి ఇదో అద్భుతకానుక కానున్నది అని స్వామీజీ చెప్పారు. 108 దివ్యదేశాల వైభవాలను, వాటి విశిష్టతలను సంక్షిప్తంగా తెలియచేసేలా ఇక్కడ శిలామయ రూపాలను ఏర్పాటు చేస్తున్నాం. వందలమంది శిల్పులు, శిల్పాచార్యులు, ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, కళాదర్శకులు, కళాకారులు, ఆచార్యుల వైభవం తెలిసిన పండితులు ఈ మహాక్రతువులో భాగస్వాములవుతున్నారు.

జగద్గురువు శ్రీ రామానుజాచార్య 120 ఏళ్ల వారి జీవితకాలాన్ని సూచిస్తూ 120 కిలోల బంగారు మూర్తిని రూపొందిస్తున్నారు. ఆ బంగారుమూర్తికి నిత్యార్చనలు జరిగే ఏర్పాట్లు చేస్తున్నాం. ఆధునిక సాంకేతిక విజ్ఞానంతో శ్రీ రామానుజుల జీవితానికి సంబంధించిన సందేశాత్మక సన్నివేశాలు, ఆయన విజయాలు, వాగ్ధాటిని తెలియచేసేలా కళాత్మక ప్రదర్శనలు తీర్చిదిద్దుతున్నారు. రామానుజుల మూర్తికి లోకాలను చల్లగా చూడాలని ప్రార్థించే, నర్తించే జలధారలతో దివ్యాభిషేకం జరిగేలా సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ఉంటుంది. మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.400 కోట్లవరకు ఉంటుందని అంచనా అని స్వామీజీ వివరించారు. ప్రపంచం గర్వించే సోషల్ సైంటిస్ట్ రామానుజాచార్య. ఆయన ఒక గొప్ప మానవతావాది. మానవులంతా సమానమేనని చాటిచెప్పిన ఆయన బోధనలు వెయ్యేండ్లుగా భూగోళమంతటా ప్రతిధ్వనిస్తున్నాయి అని చెప్పారు.

భారతదేశానికి శ్రీమద్రామానుజాచార్య అందించిన అపురూప మానవతా సిద్ధాంతాల కానుకల స్ఫూర్తితో, శ్రీ రామానుజసహస్రాబ్ది సందర్భంగా సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ఏర్పాటుకు సంకల్పం చేసుకున్నాం. 2017లో దీనిని పూర్తిచేయాలనే దీక్షతో పనిచేస్తున్నాం. జగదాచార్యులకు ఇది మేము సమర్పించే కృతజ్ఞతాపూర్వక కానుక అని త్రిదండి శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామీజీ ఉద్ఘాటించారు. లా ఆఫ్ ది లాండ్‌ను గౌరవించడం పౌరుడి బాధ్యతని స్వామీజీ అన్నారు. పౌరులందరూ ప్రమాణపూర్తిగా రాజ్యాంగం ప్రకారం నడుచుకోవాలి. అటువంటి ప్రమాణం చేయడానికి ఇది తగిన సమయం అని ఉద్బోధించారు. ఉగ్రవాదాన్ని ప్రేమద్వారానే గెలవాలని చెప్పారు. అందరినీ సమభావంతో చూస్తున్నారంటూ

> రామానుజుడు విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రాచుర్యంలోకి తెచ్చినవాడైనప్పటికీ, కొన్ని సంప్రదాయాలను ఆయన పాటించలేదు. ఉదాహరణకు పదునెనిమిది సార్లు తిప్పించుకొని ఎట్టకేలకు తిరుమంత్రాన్ని ఉపదేశించిన గోష్ఠీపూర్ణులనే తిరుక్కోట్టియార్ నంబి ఆదేశాన్ని కాదని ఒక విష్ణ్వాలయం గోపురం నుంచి తిరుమంత్రాన్ని అందరికీ వినపడేలా ప్రకటించారు. తిరుక్కోట్టి యార్ నంబి యామునాచార్యుల శిష్యులలో ఒకరు. పరమ పవిత్రమైన ఈ మంత్రాన్ని ఎవరికి పడితే వారికి ఉపదేశించ వద్దనీ, విన్నంత మాత్రాన్నే ముక్తి కలుగుతుందనీ నంబి చెపితే నేనొక్కడినీ దాని దుష్ఫలితాన్ని అనుభవిస్తే నేమి, అందరికీ ముక్తి కలుగుతుంది గదా! అనే ఉదార భావనతో ఆయన గుడి గోపరం ఎక్కి తిరు మంత్రాన్ని అందరికీ అందించారు.

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు మంగళాశాసనాలు చేశారు...

శ్రీ రామానుజాచార్య ఒక గొప్ప మానవతావాది. మానవులంతా సమానమేనని చాటిచెప్పిన ఆయన బోధనలు వెయ్యి ఏండ్లుగా భూగోళమంతటా ప్రతిధ్వనిస్తున్నాయి. భయంతోనో, కోరికలతోనో భగవంతుడిని ఆరాధించడం అంతగా సమర్థనీయం కాదనీ, ప్రేమగా, వాత్సల్యపూరితంగా, చాలా ఇష్టంగా ఆరాధించాలనేది రామానుజాచార్య సిద్ధాంతం.శ్రీరామానుజుల ఆలోచనాధార కలకాలం నిలిచి ఉండేలా ఆయన సహస్రాబ్ది సందర్భంగా సమతామూర్తి స్ఫూర్తి కేంద్రం ప్రాంగణ నిర్మాణం జరుగుతున్నది. ప్రపంచానికి ఇదో అద్భుత కానుక కానున్నది. వందలమంది శిల్పులు, శిల్పాచార్యులు, ఆర్కిటెక్టులు, ఇంజినీర్లు, కళాదర్శకులు, కళాకారులు, ఆచార్యుల వైభవం తెలిసిన పండితులు ఈ మహాక్రతువులో భాగస్వాములవుతున్నారు.

దీపావళి రోజునే జననం: శ్రీ చిన్న జీయర్, చీకటిని జయించి వెలుగులు నింపే హిందువుల పండుగైన దీపావళి రోజున రాజమండ్రి సమీపంలోని అర్తమూరులో శ్రీమన్నారాయణాచార్యులుగా జన్మించారు. ఈ సమీపంలోని గౌతమ విద్యా పీటంలో వేద గ్రంథముల మరియు వైష్ణవ సంప్రదాయాలలో శిక్షణ పొందారు. 23 సంవత్సరాల వయసులో ఐహిక సుఖములను త్యజించి సన్యాసిగా మారతానని ప్రమాణం చేసారు... దీని పర్యవసానంగా జీయర్ అయ్యారు. చిన్నజీయర్ తన గురువు పెద్ద జీయర్ అని చెప్పుకుంటారు.

విదేశాలలో ధర్మ ప్రచారం: జీయర్ స్వామి విదేశాల్లో భారతీయ ధర్మ ప్రచారానికి వెళ్ళడం వెనుక ఒక దైవికమైన ఘటన ఉంది. 1992లో, 1993లో కూడా ధర్మప్రచారానికి ఆయనను విదేశాలకు రమ్మని అడిగారట... కానీ రానని చెప్పారు స్వామి. 1993లో జరిగిన ఓ సంఘటన వలన వెళ్లాల్సి వచ్చిందట...ఆ ఏడాది దీపావళి వేడుక తరువాత అర్ధరాత్రి విజయవాడ దగ్గర సీతానగరంలోని స్వామి ఆశ్రమం నుంచి వారు నిత్యం ఆరాధించే కోదండ రామస్వామి విగ్రహాలు చోరీ అయ్యాయి. మూడు రోజుల పాటు ఆశ్రమంలో నిద్రాహారాలు లేవు. ఆ రాత్రి అక్కడ బీట్‌లో ఉన్న కోటేశ్వరరావు అనే ఎస్.ఐ. ఇదంతా చూసి, దేవుడి విగ్రహాలు దొరికే వరకు కట్టుకున్న దుస్తులు కూడా మార్చను అని దీక్ష పట్టారు. నాలుగో రోజున దొంగల్ని పట్టుకున్నారు. విగ్రహాలు సాధించారు. స్వామికి ఆ సమాచారమిచ్చారు. అయిదో రోజున విగ్రహాలు రావడంతో, వెయ్యి కలశాలతో మా స్వామికి అభిషేకం చేసి, ఆరాధించడం జరిగింది.. అప్పటి నుంచి ప్రతి ఏటా దానికి గుర్తుగా మా ఆరాధ్యదైవమైన కోదండరామ స్వామికి సహస్ర కలశాభిషేకం చేస్తున్నారు. ఇవాళ్టికీ కోటేశ్వరరావుగారు ఎక్కడున్నా, ఆ రోజున ఆ కార్యక్రమానికి వస్తారట... ప్రస్తుతం ఆయన హైదరాబాద్‌లో ఉన్నతాధికారి. ఆయన వచ్చాక, ఆయన చేతులకు తాకించి కానీ, ఆ అభిషేక కార్యక్రమం మొదలుపెట్టరట... ఈ విగ్రహాల చోరీ వ్యవహారం జరిగాక, సాక్షాత్తూ స్వామే ఎలాగూ బయటకు వెళ్ళాలని అనుకుంటున్నప్పుడు, తామే స్వయంగా తీసుకొని ఎందుకు వెళ్ళకూడదని అనిపించిందట... అది స్వామి ఆదేశంగా భావించి, అప్పటి నుంచి ధర్మప్రచారం కోసం విదేశాలకు వెళ్ళి వస్తున్నామని చెప్పారు స్వామి.

> **జనన కాలానికి, కుటుంబానికీ సంబంధించిన ఇతర వివరాలు :** పింగళ నామ సంవత్సరం, చైత్ర మాసం. శుక్లపక్షం పంచమి తిథి, బృహస్పతి వారం, ఆర్ద్రా నక్షత్రం, కర్కాటక లగ్నం. ఆయన తల్లి కాంతమతి, తండ్రి కేశవా చార్యులు. హరీత గోత్రం. ఆపస్తంబ సూత్ర యజుశ్శాఖాధ్యాయులు. తండ్రి వద్దా, కాంచీపురంలోని యాదవ ప్రకాశకుల వద్ద ఆయన విద్యాభ్యాసం జరిగింది. విద్యాభ్యాస కాలంలోనే ఆయనలోని విశిష్టాద్వైత సిద్ధాంత విశ్వాసాలు వికాసం పొందాయి.

స్వామీజీ ఆధ్వర్యంలో ఉచిత వైద్యం: పెద్ద స్వామి (పెద్ద జీయర్ స్వామి) వారు ప్రసిద్ధ ఆయుర్వేద వైద్యులు. చిన్న జీయర్ తండ్రి గారు ఆ రోజుల్లోనే చెన్నైలో చదువుకొన్న ఎల్.ఐ.ఎం (లైసెన్స్ డ్ ఇండియన్ మెడిసిన్) డాక్టర్. ఇద్దరూ వైద్యంలో దిట్టలే...ఆ రోజుల్లో ఖరీదైన వైద్యం చేయించుకోలేని పేదవర్గాలకు అండగా వీరి తండ్రి వాటికి ప్రత్యామ్నాయంగా హోమియో మందులు ఇచ్చేవారు. అదే పద్ధతి కొనసాగిస్తూ చినజీయర్ స్వామి కూడా అందరికీ అందుబాటులో వైద్యం ఉండాలనే తపనతో శంషాబాద్‌లోని తన ఆశ్రమంలో హోమియో కాలేజ్, ఆసుపత్రి నడిపిస్తున్నారు. అటు ప్రజలకు ఆరోగ్యం ఇటు ఆధ్యాత్మికతతో కూడిన మానసిన ఆరోగ్యం రెండూ ఏకకాలంలో అందజేస్తున్నామన్నారు.

బడుగులకు అండగా నిలిచిన భగవానుడు శ్రీ రామానుజాచార్యులు: విష్ణుభక్తులకు శివభక్తులకు తగవుతీర్చి హైందవమతంలోని దురాచారాలను రూపుమాపి, దళితబహుజనులకు హైందవ దేవాలయాలో ప్రవేశంకల్పించి, ఆపత్కాలంలో కాపాడిన మహనీయుడు శ్రీ రామానుజాచార్యులు... వీరి సేవలను భారతజాతి మరువలేదు..! అహంబ్రహ్మాస్మి నేను బ్రహ్మమును – అనుకోంటూ, శాస్త్రజ్ఞులమనుకొంటూ అపార్ధములనుదీయు గర్వితులు, అహంకారులు అగు గర్వితమతులైన పండితులు, తాము అగ్రకులజులమనియు, తాము చెప్పినదే వేదమని, తమకు తిరుగులేదు అనుకొంటూ బ్రాహ్మణులు తామే భావించుకుంటూ విర్రవీగుచూ సామాన్య ప్రజల అజ్ఞానమును అవకాశంగా తీసికొని వారిని ధర్మం పేరుతో దోపిదీచేయుచూ మానవద్రోహానికి, జాతి ద్రోహానికి ధర్మద్రోహానికి పాల్పడుతూ పబ్బం గడువుకొంటున్న దుర్మార్గ, ధూర్త జనుల బారినుండి విడిపించి మానవులను రక్షించి ఉద్ధరించుటకు శ్రీ రామానుజాచార్యులు ఎనలేని కృషిచేసిన మహానుభావుడు. ఆయన అడుగుజాడల్లో నడిచే కలియుగ రామానుజాచార్యుడే శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి.

రామానుజాచార్యుడు:రామానుజాచార్య లేదా రామానుజాచార్యుడు (క్రీ.శ. 1017 – 1137) విశిష్టాద్వైతమును ప్రతిపాదించిన గొప్ప తత్వవేత్త, ఆస్తిక హేతువాది, యోగి. రామానుజాచార్యుడు త్రిమతాచార్యులలో ద్వితీయుడు. కర్తవ్యదీక్షలో ప్రదర్శించవలసిన ధైర్యానికి, దేవునిపై చూపవలసిన అనన్య సామాన్యమైన నమ్మకానికీ, సాటిలేని భక్తికీ, రామానుజాచార్యుని జీవితం ఉదాహరణగా చెప్పుకోవచ్చు.

సాధించిన ముఖ్య ఉద్దేశ్యాలు:మొదటిది, ప్రబలంగా కొనసాగుతున్న, బౌద్ధ, జైన, శైవ, వైష్ణవ సాంప్రదాయాలన్నీ అనాదిగా వస్తున్న వైదిక మతాన్ని అనుసరించి వచ్చినవేననీ, ఈ మతాలు దేవుడిని కొలవటానికి వచ్చిన వేర్వేరు మార్గాలే కానీ, వైదిక మతానికి బదులుగా పాటించవలసినవి కాదని నిరూపించటం. రెండవది, ఆదిశంకరుని అద్వైత సిద్ధాంతంలోని లొసుగులను సరిదిద్ది, విశిష్టాద్వైత సిద్ధాంతాన్ని ప్రతిపాదించటం.




నిజాన్ని ఎప్పుడూ ఎవరూ తుడిచివేయలేరు. నిజాలన్నీ కూడా మృత్యువనే న్యాయస్థానంలో పరీక్షింపబడాలి. -రవీంద్రనాథ్ ఠాగూర్

శరీరానికి వ్యాయామం ఎలాంటిదో, మనస్సుకు చదువు కూడా అలాంటిదే. -రిచర్డ్ స్టీల్

వింతలు- విడ్డూరాలు

✦ ప్రపంచంలో మొత్తం ఉత్పత్తయ్యే ధనియాలలో

మూడింట రెండు వంతులు

ఇటలీలోని ఒక్క కొండలోయ ప్రాంతంలోనే పండుతాయి!






Cotton Candy - పీచుమిఠాయి

ప్రపంచంలో అత్యధిక పోస్టాఫీసుల్ని కలిగి ఉన్నది మనదేశమే.





మన శరీరంలో ఒక్క కార్నియాకే రక్త ప్రసరణ జరుగదు. ఇది గాలి నుంచి నేరుగా ఆక్సిజన్‌ను తీసుకుంటుంది.

Cat





* 90 -- భారతదేశం నుంచి సాఫ్ట్‌వేర్ సేవలను పొందుతున్న దేశాలు

రత్నాల తూకానికి వాడే **'కారెట్'** అనే పదం 'కారొబ్' అనే చెట్టు నుంచి వచ్చింది. మధ్యధరా ప్రాంతంలో పెరిగే ఈ చెట్టు విత్తనాలను ప్రాచీన కాలంలో జాతి రత్నాల బరువుకు ప్రామాణికంగా తీసుకునేవారు!



ప్రపంచంలో నీటి తరవాత అత్యధికంగా ఉపయోగించే పదార్థం కాంక్రీటు.





పత్రిక చదవడంతో పోలిస్తే కంప్యూటర్‌పై చదవడం 25 శాతం నెమ్మదిగా సాగుతుంది!





ఆవు నెమరు వేసేటప్పుడు రోజుకి సుమారు 40,000 సార్లు దవడలను కదుపుతుంది.





Crocadile - మొసలి

మొసలి నేలమీద నేరుగా మాత్రమే వేగంగా పాకగలదు . అది పక్కలకు అంత సులభముగా తిరగలేదు . మొసలి వెంటబడిన సందర్భాలలో జిగ్ జాగ్ గా పరుగెత్తితే దానినుంచి చాలా సులువుగా తప్పించుకోవచ్చు .

న్యాయాన్ని, ధర్మాన్ని, సుఖ సంతోషాలను ఆఖరికి మనిషిలోని దైవత్వాన్ని కూడా యుద్ధం చంపివేస్తుంది. -చార్లెస్ వైనర్

కథ

ప్రేమకానుక!

హుమాయున్ సంఘీర్



ముడతలు పడ్డ చర్మం, మసకబారిన కళ్ళకి కళ్ళజోళ్ళు, భర్త చనిపోయిన స్త్రీ అని అందులోనూ ఆమె వృద్ధాప్యఛాయల్లో వుండి నీరసంగా వున్నట్టు చెప్పకనే తెలిసిపోతుంది. జీవితంలోని వివిధ కోణాలని చాలా దగ్గరగా, తీక్షణంగా చూసిన అనుభవం ఆమె రూపాన్ని చూస్తే ప్రస్ఫుటంగా తెలిసిపోతుంది.

ఆమె ప్రక్కనే ఓ ఆరడుగుల అందగాడు ఉన్నాడు. పోలికలు... చూస్తూ ఆమె కొడుకే అనుకుంటారు. పెళ్ళైన చాలా యేళ్ళకి కలిగిన ఏకైక కొడుకతను. 'కొడుక్కి ఇంజనీరింగ్‌లో సీటొస్తే ఆ ఏడుకొండలవాడి దర్శనం చేస్కుంటానని' ముడుపు కట్టింది సీతమ్మ. ఆమె కోరిక నెరవేరింది. కొడుక్కి మంచి పేరున్న ఇంజనీరింగ్ కాలేజీలో సీటు దొరికింది. తడవే... ఇక తిరుపతికెళ్దామని బయలుదేరారు తల్లికొడుకులు.

బస్సుకోసం చాలా సేపట్నించి మహాత్మాగాంధీ బస్టాండ్‌లో వేచియున్నారు. అక్కడ కుర్చీలో కూర్చొని జపమాల తీసి రామానామజపం చేస్తోంది సీతమ్మ.

"అమ్మా... ఇప్పుడే వస్తాను..." అని చెప్పి, బ్యాగుల్ని సీతమ్మకి దగ్గరగా జరిపి, ప్రక్కనే వున్న బుక్‌స్టాల్ వైపు నడిచాడు ప్రేమ్. సీతమ్మ ధ్యానంలో వుండిపోయింది. వివిధ ప్రదేశాలకు వెళ్ళే బస్సుల రాకపోకల గురించి ఫ్లాట్‌ఫాం నెంబరుతో సహా మైకుల్లో ఎనౌన్స్‌మెంటు మూడు భాషల్లో కొనసాగుతోంది. ప్రయాణీకులతో బస్టాండ్ ఆవరణం అంతా... కిక్కిరిపోయివుంది. బస్సుల కోసం పరుగులతో ఎవరి హడావిడిలో వారున్నారు.

స్వీపర్లు వచ్చి చెత్తకాగితాల్ని ఏరేస్తూ పరిసరాల్ని శుభ్రంగా ఊడుస్తున్నారు.

ఈ మధ్య నగరానికి బాంబుల బెడద ముసురుకుంది. "అనుమానితులపట్ల, అనుమానాస్పద వస్తువల పట్ల జాగ్రత్తగా వుంటూ, పోలీసులకి సహకరించవలసిందిగా..." మరో అనౌన్స్‌మెంటు కూడా మూడు భాషల్లో కొనసాగుతోంది.

సీతమ్మ ఈ ప్రపంచంతో పనిలేనట్టు తనదైన అద్వైత ప్రపంచంలో వుండిపోయింది.

కాసేపటికి బ్యాగులోంచి మంచి నీళ్ళబాటిల్ తీసి గట... గటా గొంతు తడుపుకుంది.

ఆమెకెదురుగా ధవళ వస్త్రాల్లో వున్న ఓ నడివయసు పెద్దాయన తనవైపే చూడటం గమనించింది సీతమ్మ.

సీతమ్మ కూడా అతనివైపు కాసేపు పరీక్షగా చూసింది. తెల్లని మెలితిరిగిన మీసాలు, తెల్ల జనుములా తల్లో వెంట్రుకలు, చేతిలో కర్ర, కళ్ళజోడు, లాల్చి, ధోవతిలో మునసబులా వున్నాడు. అతనివైపు కన్నార్పకుండా చూస్తుండిపోయింది సీతమ్మ. ఆమె అంతరంలోంచి సర్రున ఏదో పాకినట్లైంది. గత జ్ఞాపకాల దొంతరల తలుపులు తెరుచుకున్నాయి. ఏదో పోగొట్టుకున్న వస్తువు చాలా రోజులకి దొరికినట్టు అనిపించి ఒక్కసారిగా నీరసాన్ని వీడి గబుక్కున లేచి... నిల్చుంది. కానీ... ఆమె చూపులు మాత్రం ఆ పెద్దాయన మీదే ధృడంగా కేంద్రీకృతమైవున్నాయి. "అతను తనకి బాగా దగ్గరి మనిషేకదా... అనుకొని లోలోన చాలా సేపటిదాకా అవస్థపడింది.

అదే అవస్థలో ఆ పెద్దాయన కూడా వున్నాడు."ఖచ్చితంగా ఆయన రామరాజే" అనే ధీమాకొచ్చింది. ఆయన ఆమెని పోల్చుకొని తనని సమీపిస్తున్న కొద్దీ సీతమ్మలో అదోరకమైన అలజడి మొదలైంది. చేతిలో వున్న జపమాలను బొడ్లో చెక్కుకుంది. సన్నగా ఆమె ముఖంలో సంతోషం అలుముకోసాగింది. "బాగుకున్నావా సీతా... ఎన్నాళ్ళయింది నిన్ను చూసి... దగ్గరగా వచ్చి, ఆమెకెదురుగా నిల్చుని అడిగాడా పెద్దమనిషి.

ఆ మాట వినగానే ఆమెలో ఉద్విగ్నత చోటు చేసుకుంది. ఎన్నాళ్ళయింది ఆ పిలుపుకి దూరమై 'సీతా'... అని ఎంతో మార్ధవంగా పలికే ఆ గంభీర్యమైన గొంతు మాట తన చెవుల్లో మారుమ్రోగాక, మనసు వీణ మీటేవారు లేక మూగబోయి వుంది. చాలాకాలం తర్వాత ఆ పిలుపు విన్న సీతమ్మ ఆనందం అవధులు చెరిపేసుకుంటోంది. కాసేపటిదాకా 'ఇది కలా నిజమా?' అనే సందిగ్ధంలో పడింది. ఆయన మళ్ళీ 'సీతా' అనేవరకు ఈ ప్రపంచంలోకి రాలేకపోయింది సీతమ్మ. "మీరేనా?" అంది ఆయన కళ్ళల్లోకి చూస్తూ... "నేనే రామరాజుని చాలా సేపట్నించి నిన్ను... చూస్తున్నాను పోల్చుకోవడానికి టైం పట్టిందంతే. కాలం ఎంత కసిగా మన మీద పగ తీర్చుకుందో కదూ?" అంటున్న ఆయన ఉఛ్వాస నిశ్వాసలు ఆమె ముక్కు పుతాలని పరిమళాలుగా తాకుతున్నాయి.

చిన్నగా సిగ్గుతో కూడుకున్న నవ్వు నవ్వింది. ఆ వెంటనే అగ్నిపర్వతం బద్దలైనట్టు ముఖం మాడ్చుకుంది.

అటూ... ఇటూ... చూసింది. ప్రేమ్ బుక్‌స్టాల్లో ఏవో పుస్తకాలు చూస్తూ... ఫోన్‌లో ఎవరితోనో మాట్లాడుతున్నాడు. తలతిప్పి ఆయన్ని మురిపెంగా చూస్తూ... "మీరెలా వున్నారూ? అంతా కులాసేనా? ఇది మనమధ్య విధి నిర్వహించిన విరామానికి ఈ కలయిక ముగింపా, కొనసాగింపా?" అంది ఉద్వేగాన్ని అనుచుకుంటూ...

"ప్రపంచంలో ఏ మనిషైనా ప్రేమని ధ్వేషిస్తాడెందుకో... ధ్వేషాన్ని ప్రేమిస్తాడెందుకో అర్థంకాదు!? ప్రేమించడం నేరమైతే ప్రపంచంలో శాంతికి చోటే లేదు. మనం మన ప్రేమలో ఓడిపోయాం. ఈ మనుషులకి 'మనీ' విలువ తప్ప 'మనసు' విలువ తెలియనంతకాలం 'ప్రేమ'కి చోటు లేదు ఈ విశ్వంలో? పెద్దరికపు వంచనలో నలిగిపోయాం, మానసికంగా చితికిపోయాం, మొండి పట్టుదల వీడని వారి పెద్దరికాలు మనకే మాత్రం భాగ్యం మిగిల్చాయి. చిటికెడు కుంకుమకి నువ్వు దూరమయ్యావు. కశికెడైనా దాంపత్య జీవనానికి నేను నోచుకోలేకపోయాను. జీవితాంతం ఇద్దరికీ కన్నీళ్ళే మిగిలాయి" అంటున్న రామరాజు హృదయం బరువెక్కింది. ఇద్దరి ముందూ గతమంతా సాదృశ్యమవసాగింది. కాఠిన్యం నింపుకున్న హృదయాలు ప్రేమామృత మనుషులకి ముక్కలుగా నరికి చూపాయి. భౌతికంగా మిగిలారు తప్ప మానసికంగా వాళ్ళెప్పుడో చచ్చిపోయారు!? చిప్పిల్లాయి ఇద్దరి కళ్ళు. కళ్ళద్దాలు తీసి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకున్నాడు రామరాజు. ఆమె కొంగుతో ఒత్తుకుంది. వారి హృదయాల్లో జ్ఞాపకాల కావ్యం ఆవేదననిదేవుతోంది. "ఏం చేస్తామండీ... పైవాడికే ప్రేమంటే గిట్టదు కాబోలు. అందుకే ప్రతినాయకులు చేత ప్రేమికుల్ని పీడిం చి చంపుతాడు. అంతా దైవలీల. శివుడి ఆజ్ఞ లేనిది చీమ కరువదు..అలాగే... ఈ ప్రేమ యుద్ధాలూ దైవసంకల్పితమే అనుకుంటాన్నేను. రాజీపడటం అలావాటయ్యాక ఎలాంటి ఉపద్రవాన్నైనా ఎదుర్కొనే స్థైర్యం వచ్చేస్తుంది. మనిషిని పావులా వాడుకోవడం, బానిసలా చూడటం భగవంతుడికి చాలా ఇష్టం కాబోలు. అయినా... ఆయన స్వార్థం కోసం... నేనే నిత్యం ఆయన నామజపం చేస్తాను... మన విషయంలో దేవుడు చేసింది 'తప్పు'ని ఆయన్ని నిందించలేను 'ఒప్పు' అని సమర్థించలేను." అంటున్న సీతమ్మ కళ్ళు వర్షిస్తున్నాయి. కొంగుతో ముఖం ఒత్తుకొని వెక్కసాగింది కాసేపటిదాకి...

"సీతా' నీకు నేను నిజం చెప్పాలి. చాలా రోజుల్నుంచి నీ అడ్రస్ కోసం వెదుకుతున్నాను. ఈ నిజం నాకొక్కడికే కా కుండా నీక్కూడా తెలిస్తే బావుంటుందని నీ కోసం చాలా చో ట్ల వెదికాను... ఇదిలో... ఆ భగవంతుడి దయవల్ల కన్పించావ్. ఇప్పుడు నాకు చాలా రిలాక్స్‌డ్‌గా వుందనుకో. నిజం నీకు చెప్పేస్తే నా గుండె మీదినుండి పెద్ద బరువు దిగిపోతుం దనుకో..." అంటున్న అతని మాటలు వింటున్న సీతమ్మ భృకుటి ముడిపడింది!? రామరాజు మాటలు అర్థంకాక తొట్రుపాటులో పడింది? మళ్ళీ రామరాజే కల్పించుకుంటూ "నువ్వు సరిగ్గా ఇరవైయేళ్ళ క్రితం రంగారెడ్డి జిల్లా ప్రసూతి ఆస్పత్రిలో పండంటి ఆడపిల్లకి జన్మనిచ్చావ్..." అంటూ ఆగిపోయాడు రామరాజు. బుక్‌స్టాల్ వైపు చూసింది. ప్రేమ్ ఇంకా ఫోన్‌లోనే మాట్లాడుతున్నాడు. ఆమెకేం అర్థంకాక రామరాజుని చూస్తూ బిత్తరపోయింది!?

"నువ్వేం కంగారు పడాల్సిన విషయమేమీ లేదు సీతా... సరిగ్గా అదే టైంలో నాభార్య కూడా అదే హాస్పిటల్లో మగబిడ్డకి జన్మనిచ్చి తనువు చాలించింది. నాకిలా ఎందుకు చేయాలన్పించిందో చెప్పలేను. విషాదప్రవాహంలో కొట్టుకుపోతున్న నాకు నీ కూతురు గొప్ప ఓదార్పు అనుకున్నాను. అంతే... రాత్రి ఒంటిగంట అప్పుడు నా బిడ్డని నీ ప్రక్కలో పడుకోబెట్టి నీబిడ్డని ఎత్తుకొచ్చుకున్నాను. తనలో నిన్ను చూసుకుంటూ నీ బిడ్డని నా బిడ్డగా నా బిడ్డని నీ బిడ్డగా పెంచుకున్నాం. నువ్విచ్చిన మహాప్రేమకానుకొని నా చిట్టితల్లిని అల్లారుముద్దుగా సాకాను. నీ దగ్గర కూడా నా బిడ్డ మహారాజులా పెరుగుతాడనుకున్నా... అది నిజమైంది. కొన్నాళ్ళకి ఈ విషయం నీతో చెప్పాలనుకున్నా...కానీ మీ రు ట్రాన్స్‌ఫర్ అయి చెన్నై వెళ్ళారని తెలిసింది. అక్కడికీ అడ్రస్ కోసం చాలా ట్రై చేసాను. కానీ... అడ్రస్ ఎంతకీ దొ రకలేకపోయింది. ఇన్నాళ్ళకైనా నీకు నిజం చెప్పాననే తృప్తి మిగిలింది. సీతా... నేను చేసింది తప్పంటావా? తప్పైతే నన్ను క్షమించు..." అని సీతమ్మ చేతుల్ని పట్టుకొని తన నుదురుకి ఆన్చుకొని పొగిలి ఏడ్చేస్తున్నాడు రామరాజు.

ఆయన కన్నీళ్ళు ఆమె మడమల్ని తడిపేసాయి. అంతా విన్న సీతమ్మ బొమ్మలా బిగదీసుకుపోయింది. అప్రయత్నంగానే కన్నీళ్ళు నేలతడుపుతున్నా యి. అతనికేం సమాధానం చెప్పాలో తోచటం లేదామెకి. ప్రేమ్ వైపు మళ్ళీ చూసింది. కాసేపటికి ఆమె చేతులు వదిలి కాస్త దూరంగా నిల్చున్నాడు రామరాజు. అప్పుడే ప్రక్కనుండి... "నాన్నా...మన బస్సొచ్చింది పదా..." అంటూ వచ్చి బ్యాగు అందుకుంది సిరి. మేనిఛాయతో మిలమిలా మెరిసిపోతోంది సిరి. "నమస్తే... ఆంటీ..." అంటూ గౌరవవందనం చేసింది సిరి. రామరాజు తన కళ్ళతో 'తనే నీబిడ్డ' అన్నట్టు సంజ్ఞ చేసాడు.

యవ్వనంలో తనున్నట్టుగానే వుంది సిరి. సీతమ్మ ఎదురుగా నిల్చున్న తన ప్రతిరూపాన్ని కన్నార్పకుండా చూస్తుండిపోయింది. అప్పుడే ఓ వీక్లి చేతపట్టుకొని ఇటువైపునుండి ప్రేమ్ వచ్చాడు. బస్సు ప్లాట్‌ఫాం మీదికొచ్చిందనే హడావిడిలో బ్యాగు చంకనేస్కుంటూ "అమ్మా... పదా... మన బస్సొచ్చింది అంటూ రామరాజు వైపు చూసాడు. రామరాజు యవ్వనంలో ఉన్నట్టే ఉన్నాడు ప్రేమ్ కూడా. కొడుకు వైపు రెప్పవాల్చకుండా అలా చూస్తుండిపోయాడు కాసేపటిదాకా...

"ప్రేమ్ ఈయన మన దూరపుబంధువు రామరాజు అంకుల్. తను వాళ్ళమ్మాయి సిరి" అని పరిచయం చేసింది సీతమ్మ. "నమస్కారం అంకుల్. హాయ్ సిరి" అంటూ కదుల్తున్న అతనివైపు చూస్తూ మైమర్చిపోసాగాడు రామరాజు. సీతమ్మ కూడా సిరి మీదనుండి తన దృష్టిని మరల్చుకోలేకపోతోంది. రామరాజు వైపు కృతజ్ఞతాపూర్వకంగా చూ సింది. సీతమ్మ రామరాజు వైరక్తికంగా నవ్వాడు. ఆయన నవ్వుల్లో జీవంలేదు. జీవితంలో రంగుల్లేవు! జీవన కదనరంగంలో పోరాడి... పోరాడి గెలిచి ఓడి... ఓడి... పడిపోయినట్టుగా నిరాసక్తంగా వుంది ఆయన నిలువుదృశ్యం?? అంటే... మన ప్రేమకానుకలుగా మీ ప్రతిరూపం నా దగ్గర, నా ప్రతిరూపం మీ దగ్గర ఉన్నారన్న విషయం మర్చిపోయి బతికాన్నేను. ఇంత గొప్ప కానుకిచ్చిన మీ ఋణం వచ్చే జన్మలో తప్పకుండా తీర్చుకుంటాను. 'ప్రేమకి ఓటమి ముగింపు కాదు గెలుపు కొనసాగింపు కావాలి' మనసులో అనుకొని నిట్టూర్పు శ్వాస వదుల్తూ ఉత్తరం వైపు కదిలింది సీతమ్మ. 'మళ్ళీ జన్మంటూ వుంటే కలిసి జీవితాన్ని పంచుకుందాం. అంతవరకు ఈ జన్మకి ఈ ప్రేమకానుకలే మనకు ప్రాణవాయువులు' అనుకొని దక్షిణం వైపు కదిలాడు రామరాజు. కొద్దిదూరం వెళ్ళాక వెనక్కి మరలిచూసింది సీతమ్మ. రామరాజు కూడా చూసాడు. 'అదే కడచూపు!' అన్నట్టు ఇద్దరూ ఒకే సారి ముఖాలు త్రిప్పుకొని, బస్సులవైపు నడిచారు కడుభారంగా, తనదైన ప్రపంచంలోవున్న ప్రేమ్‌ని చూసాడు మళ్ళీ... దూరంగా మూల మరలుతున్నాడు. సిరిని కూడా చూడాలనే అవస్థలో మరిలిచూసింది సీతమ్మ. కానీ... ఎవరికెవరు కానరాకుండా కనుమరుగైపోయారు.


గుటకాయ...

"డాక్టర్! మా ఇంట్లోకి వెళ్ళాలంటే కుదరడం లేదు. ఆటోమేటిక్ డోర్ లాకైపోయింది. మీరు త్వరగా రావాలి..!" అన్నాడు వినోద్ హడావుడిగా.

"దానికి ఏ కార్పెంటర్నో పిలవాలి గానీ నాకు ఫోన్ చేస్తే ఎలా..?" అడిగాడు డాక్టర్.

"మేం అంతా సరదాగా బైటికెళ్లాం. మా వాడిని ఒంటరిగా ఇంట్లోనే వదిలేసి వేళ్లాం. తాళం చెవిని మింగేశాడు. సార్..!" అసలు విషయం చెప్పాడు వినోద్.

సూర్య బుడత





ఒక్కొక్కదానికి ఖర్చు ఎంత?

రామయ్య రూ 4,25,320 ఇల్లు కట్టాడు. ఇంటి స్థలం ఖరీదు ఆ ఇంటి కైనా మొత్తం ఖర్చులో 43% సమానం. కరెంటు కి ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 18%, నల్లాలకు ఖర్చు ఇంటి కైనా మొత్తం ఖర్చులో 9% మిగిలిన 30% ఇంటి కట్టుబడి కి ఖర్చు. అయితే స్థలం ఖరీదు, కరెంటుకి, నల్లాలకి, మరియు ఇంటి కట్టుబడి కి ఖర్చు ఎంత?

జవాబు: స్థలం ఖరీదు రూ. 182887.60, కరెంటు కి రూ. 76557.60, నల్లాలకు రూ. 38278.80, ఇంటి కట్టుబడికి రూ. 127596.00

చామర్తి వెంకట రామ కృష్ణ
1-9-714 /-201
అడిక్మెట్, హైదరాబాద్ 500044


దారిని చూపండి



గిలిగింతలు పెడితే నవ్వెందుకు వస్తుంది?

మన శరీరంలో ఎన్నో అవయవాలు, అవ యవ భాగాలు ఉన్నా, అందులో కొన్ని చాలా సున్నితమైనవి వుంటాయి. ఆ భాగాల్లో ప్రాణప్రదమైనవి, జీవానికి చాలా విశిష్టమైన అంతర్భాగాలు ఉంటాయి. ఉదాహరణకు చంకల కింది భాగంలో ఉన్న ఉరఃపంజరం (Chest) చాలా ముఖ్యమైనది. ఎందుకంటే అందులోనే జీవానికి అతి ముఖ్యమైన ఊపిరితిత్తులు, గుండె లాంటి భాగాలు ఉంటాయి. అలాగే మెడ భాగంలో మెదడుకు, శరీ రానికి అనుసంధానమైన నాడులు, రక్తనాళాలు, శ్వాస నాళం, ఆహార వాహికలాంటి కీలక భాగాలు ఉంటాయి. ఇలాంటి ముఖ్యమైన అవయవాలుండే భాగాల్లో బయట నుంచి ఎలాంటి స్పర్శ, లేదా వత్తిడి కలిగినా దానికి వెంటనే స్పందించి, నిరోధించే వ్యవస్థ శరీరంలో ఉంటుంది. ఆయా భాగాల్లో నాడీతంత్రులు బాగా విస్తారంగా ఉంటాయి. అందువల్లనే ఇతరులు ముట్టుకోగానే కితకితల రూ పంలో మెదడుకు సందే శాలు అందుతాయి. ఆ స్పర్శ, ఒత్తిడులను నివారిం చేందుకు మెదడు మన శరీరాన్ని పురికొల్పుతుంది. అందువల్లనే మనం చటు క్కున నవ్వుతూ తప్పించు కోడానికి ప్రయత్నిస్తాం.

తేడాలు గుర్తించండి



రంగులు వేయండి



జీవితం బరువు బాధ్యతలను ఆనందంతో వహించడం నేర్చుకోవాలి. -శ్రీమద్భాగవతం

వాత్సాయన





బీర్జాల ప్రాముఖ్యిత

పురుషాంగం వెనుక, తొడల మధ్య వేలాడుతూ కనిపిస్తాయి బీర్జాలు. స్రోటం అనబడే చర్మపు సంచిలో ఇవి అమరి వుంటాయి. ఇవి స్త్రీల ప్రత్యుత్పత్తి వ్యవస్థలో అండాశయాలు వంటివి. వీటిల్లోనే వీర్యం తయారవుతుంది. తయారయిన వీర్యం వాస్ డిఫెరాన్ అనే నాళం ద్వారా పురుషాంగానికి చేరుకుంటుంది. లైంగికోద్రేకం ఏర్పడినపుడు అంగం గట్టిపడి మైధునానికి పురిగొల్పుతుంది. మైధున సమయంలో కామోద్రిక్తత, ఉత్కంఠ మరింత తారాస్థాయికి చేరుకోవడం జరిగి, అప్పటికే పురుషాంగంలోకి చేరుకున్న వీర్యం స్త్రీ యోనిలోకి చిమ్మబడుతుంది.

హస్తప్రయోగం చేసుకునేటపుడు కూడా ఇదే విధంగా జరుగుతుంది. కొద్దిపాటి లైంగికాలోచనలు ఏర్పడగానే పురుషాంగంలోకి వీర్యం చేరుకోవడం జరుగుతుంది. అలా చేరుకున్న వీర్యం, పూర్వరతి సమయంలో స్రవించే ద్రవంతో బాటూ స్వల్ప మోతాదులో బయటకు విడుదల కావటం జరుగుతుంది. అందుచేతనే పూర్తిగా అంగప్రవేశం చేయకపోయినా, జననేంద్రియాల వద్ద ఏర్పడిన తడి లేదా స్కలనం వల్ల కూడా గర్భం వచ్చే అవకాశాలు వుంటాయి. పునరుత్పత్తికి అవసరమయ్యే వీర్యాన్ని తయారు చేసే బీర్జాలు, ఒకటి చిన్నదిగాను, మరొకటి పెద్దదిగాను వుంటుంది. అలాగే ఒకటి మరొకదానికన్నా కాస్త ఎక్కువ కిందికి వేలాడుతూ వుంటుంది. కొన్ని సందర్భాలలో ఒక బీర్జం కన్పించకపోవచ్చుకూడా. శరీరపు ఉష్ణోగ్రతను బట్టి ఇవి కిందికి వేలాడడం ఆధారపడి వుంటుంది. ఎక్కువ ఉష్ణోగ్రత వున్నపుడు, బీర్జాలలో ఉష్ణోగ్రత కూడా ఎక్కువ కాకుండా వుండడం కోసం ప్రకృతి సహజంగా, బీర్జాలు కిందికి వేలాడడమనే అలవాటును కలిగివుంటాయి. బీర్జాలలో తయారయ్యే వీర్యంలోని జీవకణాలు సజీవంగా వుండడానికి ఈ ఏర్పాటు ఎంతగానో తొడ్పడుతుంది. కాగా మైధున సమయంలో బీర్జాలు, ఎప్పటిలా కాక కొంచెం పైకి చేరుకున్నట్టుగా కన్పిస్తాయి. ఇది లైంగికంగా ఉద్రిక్తమవడాన్ని సూచిస్తుంది. బీర్జాలకు దెబ్బ తగిలినపుడు వాపు ఏర్పడ్తుంది. ఒక్కోసారి బీర్జాలలో నీరు చేరుతుంది. దీనిని హైడ్రోజిల్ అంటారు. ఇతరత్రా ఏర్పడే శారీరక ఇబ్బందులలో హెర్నియా ఒకటి. బీర్జాల నివాసమయిన స్రోటం లోకి ఇతర కండర సముదాయం వచ్చి చేరడం. ఇది చాలా ప్రమాదకరం. ఇందుకు శత్రచికిత్స ఒకటే మార్గం!

మీ పురుషాంగం పరిమాణం ఎంత వుందో, మీ ఉత్తరంలో రాయలేదు. రతి చేయడానికి, స్త్రీని సంతృప్త పరచడానికి, స్తంభించిన అంగం రెండున్నర అంగుళాలు వుంటే చాలు. మీ భార్య నిరాశకు లోనుకావడానికి రెండు కారణాలు వుండవచ్చు. అందులో మొదటిది, రతి సరిగ్గా చేయకపోవడం. అందుకు మీ అంగం చిన్నదికావడం కారణం కా దు. త్వరగా వీర్యాన్ని స్కలించడం, పూర్వరతి తగి నంతగా చేయకపోవడం, సరైన భంగిమను ఎంచు కోక పోవడం..వంటి అనేక కారణాలవల్ల ఆమె తృప్తి చెందక పోయుండవచ్చు. రెండోకార ణం, ఆమె వైఖరి. కొంతమంది స్త్రీలల్లో పొడ వయిన పురుషాంగం కనిపిస్తే కాని తృప్తి అనిపించదు. మీ విషయంలో రతిని సరి గ్గా చేయకపోవడం కారణమయినట్టయి తే, అందుకు తగిన పరిష్కార మార్గాల ను ఎంచుకోండి. శీఘ్రస్కలనాన్ని అరిక ట్టేందుకు అనేక వ్యాయామాలు వున్నా యి. అలాగే పూర్వ రతిని మరింత రసభ రితంగా కొనసాగించేందుకు కూడా మా ర్గాలున్నాయి. ఆమె వైఖరిలో లోపం కారణ మయినట్టయితే, మీరు ఆమెను కౌన్సిలింగ్‌కు తీసుకువెళ్లండి. ఆమెలో లైంగికభావనలు చోటుచేసు కున్న తొలిరోజుల్లో ఏర్పడిన అభిప్రాయాల మూ లంగా పొడవయిన పురుషాంగం వల్లనే భావ ప్రాప్తి కలుగుతుందనే దురాభిప్రాయం చో టు చేసుకుని వుండవచ్చు. ఈ దురాభిప్రా యాన్ని కౌన్సిలింగ్ ద్వారా పోగొట్టవచ్చు.

ఈ రకమయిన భావావేశాలకులోను కావడాన్ని సైకాలజి లో 'ఫెటిషిజం' అంటారు. స్త్రీలకు చెందిన వస్తువులతో లైం గికానందాన్ని పొందడం దీని లక్షణం. స్త్రీలు ఉపయోగించే ఉంగరం, మెడలో గొలుసు, చివరకు వారు వాడి వదిలిన ప్యాంటీలు వంటివి సేకరించి, లైంగికానందాన్ని పొందు తుంటారు. వాటిని చూడగానే ఈ అలవాటు వున్న వారిలో కామోద్రేకం కలుగుతుంది. ఆ మానసికస్థితి ఇంకా ఎక్కువ కాకమునుపే మీరు సెక్సాలజిస్టుని కలిస్తే మంచిది.

తూర్పు-పడమర

గోడల దోషాలు - ఫలితాలు

ఇంటికి సంబంధించిన దక్షిణ దిశలో గోడ వెలుపలికి వంగిపోయినట్లయితే వ్యాధులు, మృత్యువు వెన్నంటి ఉండగలవని వాస్తు శాస్త్రం వెల్లడిస్తోంది. పశ్చిమ దిశలో గోడ బయటకు వంగి ఉన్నా ధనహాని, చోరబాధ, ఉత్తరదిశలోకి వంగి ఉన్నట్లయితే యజమాని వ్యసన పరుడు కాగలడని వాస్తు నిపుణులు చెబుతున్నారు.


తూర్పుగోడ వెలుపలికి వంగినా రాజభయము కలుగునని వాస్తు తెలిపింది. ఇంటికి ఆగ్నేయమూలలో తూర్పు గోడ వెలుపలకు వంగి వున్నట్లైతే అగ్నిభయం, దక్షిణానికి వంగినట్లైతే ప్రాణ భయము కలుగునని వాస్తు శాస్త్రం తెలుపుతోంది. గృహానికి నైరుతి మూల దక్షిణగోడ బయటకి వంగినచో కలహాలు, ఆకస్మిక కోపాలు కలుగును, పడమరకు గోడ వంగినా యజమాని భార్యకు హాని కలుగునని వాస్తు తెలుపుతోంది.

తూర్పు సింహద్వారం – ఫలితాలు...

తూర్పు దిశలో సింహద్వారం నిర్మించుకోను గృహాన్ని 'పూర్వ సింహద్వార గృహం' అంటారు. ఇట్టి గృహానికి నాలుగుపక్కల ఖాళీ స్థలం వదలి నిర్మించుకొనుట యోగ్యమైనదని వాస్తు నిపుణులు తెలుపుతున్నారు. ఈ నాలుగు ప్రక్కల స్థలం వదలినప్పుడు దక్షిణ, పశ్చిమ దిశలలో కొద్ది స్థలాన్ని, తూర్పు, ఉత్తర దిశలలో అధిక స్థలాన్ని వదలి నిర్మించుకున్నట్లైతే అందులో నివసించువారికి శుభప్రదంగా ఉండగలదని వాస్తు నిపుణులు తెలుపుతున్నారు.

గృహము నందు పైకప్పు నుంచి నీరు నాలుగు ప్రక్కల స్థలమందు పడునట్లు తూర్పునకెక్కువ స్థలాన్ని వదిలి సింహద్వారం నిర్మించినట్లైతే సకల శుభములు ప్రాప్తించునని వాస్తు నిపుణులు తెలుపుతున్నారు. అట్టి గృహాలలో నివసించువారికి సకల సంపదలు లభించి తరతరాలుగా సుఖ సంతోషాలతో తులతూగగలరని వాస్తు శాస్త్రం పేర్కొంటోంది.

నాలుగు దిశలలో ఖాళీ స్థలాన్ని వదిలి గృహాన్ని నిర్మించినట్లయితే పై అంతస్థు నిర్మించుకొనుట చాలా మంచిదని వాస్తు చెబుతోంది. తూర్పు సింహద్వారముగా నిర్మించుకున్నట్లైతే నీటివాటం తూర్పు, ఉత్తరములకే ఉంచుకొనుట ఉత్తమమని వాస్తు తెలుపుతోంది. తూర్పు సింహద్వారము ఉంచిన ఇంటికి తూర్పు గోడను ఎనిమిది సమభాగాలుగా చేసి అందు ఆగ్నేయం నుంచి మూడు, నాలుగు, ఐదు భాగంలలో సింహద్వారాన్ని నిర్మించుకున్నట్లైతే మంచి ఫలితాలు చేకురుతుందని వాస్తు శాస్త్రం తెలుపుతోంది.



సింహద్వార గేట్ల అమరిక...

ఆగ్నేయ స్థలంలో తూర్పు సింహద్వార గృహం కట్టడం శ్రేయస్కరం. కాబట్టి ప్రహరీ గేట్లు కూడా తూర్పు ఈశాన్యం, తూర్పు ఉచ్ఛంలో పెట్టుకోవడం మంచిది. దక్షిణ స్థలంలో గేటు దక్షిణ స్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణం ఉచ్ఛం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు ఉన్న స్థలంలో సింహద్వారం ఎదురుగా గేటు పెట్టాలి. తూర్పు దిశన రెండు గేట్లు పెట్టాలను కుంటే తూర్పు ఈశాన్యంలో పెద్దగేటు, తూర్పు ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు, ఉత్తరం ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

నైరుతి స్థలంలో గేటు నైరుతిస్థలంలో నిర్మించిన గృహంలో దక్షిణ లేదా పశ్చిమ దిశలలో ఏదో ఒక దిశకు మాత్రమే సింహ ద్వారం, ఇతర వాస్తు విషయాలు దృష్టిలో పెట్టుకుని గేటు పెట్టాలి. దక్షిణం ఉచ్ఛం నుంచి దక్షిణ ఆగ్నేయం వరకు, పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యంలో గేటు పెట్టాలి.

ఉత్తర దిశను ఉత్తర ఉచ్ఛం ఈశాన్యం వరకు, పశ్చిమ ఉచ్ఛం నుంచి పశ్చిమ వాయువ్యం వరకు ఎక్కడైనా సింహద్వారం ఎదురుగా గేటు పెట్టుకోవాలి. విశాలమైన ఆవరణ కలిగి రెండు గేట్లు పెట్టదలచినపుడు పశ్చిమ వాయువ్యంలో పెద్దగేటు, పశ్చిమ ఉచ్ఛంలో సింహద్వారం ఎదురుగా చిన్న గేటు పెట్టాలి.

అలాగే.. వాయువ్య స్థలంలో గేటు వాయువ్య స్థలంలో నిర్మించిన గృహంలో అవసరాన్ని, సింహద్వారాన్ని బట్టి రెండు వైపులకు లేదా కేవలం ఒకవైపుకు పెట్టుకోవచ్చు.

జాతకం

వీరికి లలితకళలయందు ఆసక్తి అధికముగా నుండును. స్వీయ సంస్కృతియందు అపారమైన ప్రేమ ఉండును. తెలివితేటలు అధికముగా కలిగి యుందురు. ఏకాంత జీవనము నందు ఆసక్తి కలిగియున్న కారణముచే సామాన్యముగా ఇతరులతో కలవరు. ఎదుటివారు వీరిని పలుకరించవలసినదే కాని, ఎదుటివారిని వీరు పలుకరిం పరు. సోమరితనము గూడ వీరి యందుండును. కార్య ములను సాధించుట యోగదాయకుడగును. కుజుడు గూడా శుభప్రదుడే. బుధుడు గూడ సామాన్య శుభప్రదుడు. గురు, చంద్రులు దోషప్రదులు. వీరు పురోగమనాభిలాషులు. మానవ జాతి పురోగమనమును గూర్చిగాని, శాస్త్ర పురోగతిని గూర్చిగాని, సంఘ సంస్కారమునందుగాని, లలిత కళలు ఆధ్యాత్మిక చింతన అను విషయములందుగాని పురోగతికై మిక్కిలి పాటుపడెదరు. నవీనత యందు ఆసక్తి అధికము. మనస్తత్వశాస్త్రము, యోగశాస్త్రము, విద్యుత్ శాఖ మొదలగు లోతైన విషయములందు వీరి మనస్సు ఆసక్తమగును. భౌతిక శాస్త్రములకు, ఆధ్యాత్మిక మార్గములకు సమ

కుంభరాశి లక్షణాలు

యందు ఉత్సాహమును అధికముగా చూపరు. ఓర్పు అధికముగా నుండును. అదృష్టము కొరకు ఎదురు చూచుట వీరిలో నుండును. పొడవైన బలిష్ఠమైన శరీరము కలిగి గుండ్రని ముఖముతో చక్కని ముఖవర్చస్సు కలిగి యుందురు. గర్వము అధికముగా నున్నప్పటికిని ఎదుటివారి కష్టనష్టములను గుర్తించి ప్రవర్తించెదరు. పరోపకారమునందు ఆసక్తి కలిగి యుం దురు. ఉన్నతోద్యోగులతో కలసిమెలసి సంచరించుట వలన పలుకుబడి అధికముగా కలిగి యుం దురు. వీరు వ్యసనములకు లోనుకాకుండా జాగ్రత్త పడవలసి యున్నది. స్వభావమును మార్చుకొనుట కష్టము, ధన వ్యయము అధికముగా నుండును.

వీరు కళత్రభావమును చెందిన సుఖము కొరకు అధికముగా పాటుపడుచుండినను కళత్రసంబంధమైన విచారమునకు లోనగుచుందురు. వీరి జీవిత భాగస్వామి గాని, స్నేహసంబంధములుగాని వారి కొరకు వీరు పాటు పడుటయే గాని, వారి ప్రేమ వీరియందు తక్కువగా నుం డును. వీరికి అపవాదులు కలుగుటకు అవకాశము న్నది. అకారణమైన అవమానములరకు గురి యగుచుందురు. వీరికి జ్ఞాపకశక్తి అధికముగా నుండును. లక్ష్యము నందు ఏకాగ్రత కలిగియుందురు. కార్యసాధనా పాటవ ము కలిగి యుందురు. పట్టుదల అధికముగా కలిగియుం డి ప్రతి విషయమును పూర్వాపర పరిశీలన చేసి కార్యరం గమున ప్రవేశింతురు. సూక్ష్మాన్వేషణ యందు నేర్పు అధికము. వీరియందు మంచితనము ఆంతరంగికము గనే యుండునుగాని, పైకి కనిపించనీయరు. మత సంబంధమైన విషయములందు ఆసక్తి దైవభక్తి, వీరి అభిమాన విషయములై యుండును. వీరికి వేదాంత విషయములందు ఆసక్తి అధికముగా నుండును. విచిత్ర విద్య లయందు అభిలాష కలిగి యుందురు. పూవులు, సువా సనా ద్రవ్యములు కలిగి శృంగారభావనలను, అనుభూ తులకు ప్రాముఖ్యము నిత్తురు. వీరికి రక్తప్రసరణయందు లోపములుండును. పంటికి సంబంధించిన అనారోగ్యము లు కలిగి యుం దురు. మితి మీరిన శ్రమ పడుట వీరి శరీర తత్త్వమునకు అనుకూల ము



గాదు. అంటువ్యాధులను పొందుటకు అనువైన శరీతత్త్వము కలిగి యున్నందున మిక్కిలి జాగ్రత్తగా వ్యవహరింపవలెను. అజీర్ణ సంబంధమైన అనారోగ్యములకు అవకాశమున్నది. కంటికి అనారోగ్యావకాశమున్నది. చర్మవ్యాధులకు గూడా అవకాశము గలదు. వీరికి శుక్రుడు అనుకూల ఫలితముల నిచ్చు చ న్వయమును ఏర్పరచుటలో వీరి మనస్సు ప్రవర్తించును. స్వచ్ఛమైన ప్రేమ, మైత్రి అనువానియందు ఆసక్తి అధిక ముగా నుండును. ఋజుప్రవర్తనము త్రికరణశుద్ధి అను నవి వీరికి ముఖ్యములు. వీరి స్వభావము తీవ్రమై ఆల స్యాదులను సహించనిదై యుండును. సామాన్యముగా మృదుస్వభావము, దయ, వినయము, మధురవక్కు కలి గియుందురు. వీరు వాక్చాతుర్యముచే ఎదుటివారిని తమ మనస్సులోని భావములకు అనుగుణముగా మార్చగల రు. తమ విశ్వాసములను మాత్రము మార్చుకొనరు. విఘ్నములు ఎదురైనను ఆదర్శములను సాధింతురు.

వీరు ఉత్సాహముగా కాలమును గడిపెదరు. సన్మానము లు, సంపద ఇష్టమేగాని వానికొరకు ప్రాకులాడరు. శ్రమ కు తగిన సపద గౌరవము లభింపదు. ధన విషయమున ఆలస్యములు, విఘ్నములు ఎదురగుచుండును. వృత్తి సంబంధమైన దూరప్రయాణములు సంభవించును. సోదరులతో కలసి ఏ కార్యము నిర్వహించినను నష్టపోవు దురు. రెండు వృత్తులలో ధనార్జనకు అవకాశము గలదు. ప్రమాదావకాశములుండుటచే జాగ్రత్త అవసరము. చిన్నపనికి గూడ ఎక్కువ ప్రయాణములు చేయవలసి వచ్చును. పితృసౌఖ్యము తక్కువ. జ్యేష్ఠ సంతతిలో కూడా వైరుధ్యముండును. జీవిత భాగస్వామికి లలిత కళల యందు ప్రావీణ్యముండును. దాంపత్యమున గౌరవం, ప్రతిష్ఠ అధికముగను, సౌఖ్యము తక్కువగను ఉండును. సంఘమున ఉన్నతులు, ఉత్తములు అగువారితో చనువు, స్నేహము, మిత్రులు అధికముగా నుండి అవసరమునకు ఆదుకొను చుందురు. మిత్రుల వననే మేలు కలుగును. బంధువుల వలన మేలు కలుగదు.

మీ సందేహాలని క్లుప్తంగా (మనిషికి 1 ప్రశ్న మాత్రమే) ఈ క్రింది వివరాలు వ్రాసి పంపండి. (పుట్టిన తేదీ వివరాలు లేనివారు 108 లోగా ఒక సంఖ్య వ్రాసి పంపండి. ఇది ప్రశ్న పద్ధతి, మనిషికి ఒక్క ప్రశ్న మాత్రమే)

పేరు : ....
పుట్టిన తేదీ : ....
పుట్టిన సమయం : ....
పుట్టిన ఊరు (మండలం) : ....
ప్రశ్న : ....

పై వివరాలతో కూడిన లెటర్‌ను ఈ క్రింది అడ్రస్‌కు పంపండి...

'జాతకం' 'సూర్య' ఆదివారం

SPR publications, Surya Soudha,
Plot.No: 185, M.C.H. NO.258/1/185,
siddi vinayaka nagar,
AyyappaSociety Opp: Hi-Tech City,
Hyderabad - 500 072.

6-11-2016 నుండి 12-11-2016 రాశిఫలం



మేషం: Aries (అశ్విని, భరణి, కృత్తిక – 1) ప్రారంభంలో తండ్రి తరపు వారితో చిక్కులు . ధనం నిలువ తగ్గిపోవుట. పెద్దవారి యొక్క కోపానికి గురవుతారు. వృత్తిలో అభివృద్ధి ఉంటుంది. గౌరవం పెరుగుతుంది. కోర్టు వ్యవహారాలు, ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. అభివృద్ధికి కొన్ని ముఖ్యమైన నిర్ణయాలు తీసుకుంటారు. మీ కింద పనిచేయువారి నుండి సహాయ సహకారాలు పెరుగుతాయి. వృత్తిరీత్యా ప్రయాణాలు చేయాల్సివస్తుంది. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం కలుగవచ్చు.



వృషభం: Taurus (కృత్తిక – 2,3,4, రోహిణి, మృగశిర – 1,2)::వారం ప్రారంభంలో సోదరుల నుండి సహకారం లభిస్తుంది. స్థిరాస్తులకు సంబంధించిన వ్యవహారాల్లో చికాకులు తొలగుతాయి. శత్రువుల చేతిలో మోసపోతారు. స్త్రీల వలన అవమానాలు కలుగుతాయి. మీరు రహస్యంగా దాచాలనుకున్న విష యాలు అందరికీ తెలియడం వలన అవమానాలు పొందుతారు. పిల్లల యొక్క అభివృద్ధి ఆశించిన రీతలో ఉండదు. సంతానం వలన చికాకులు వస్తాయి. నూతన వ్యాపార ప్రయత్నాలు వాయిదా పడతాయి.




మిథునం: Gemini (మృగశిర –3,4 ,3,4, ఆరుద్ర, పునర్వసు–1,2,3) ఈవారం ప్రారంభంలో భార్యవర్గం వారి నుండి అనుకూలత. వృత్తిరీత్యా ప్రయాణాలు చేయదురు. కుటుంబ సభ్యు లతో విరోధము. ఆదాయం కన్నా ఖర్చులు ఎక్కువ అగును. ఋణదాతల నుండి ఒత్తిడి వస్తుంది. వాహన ప్రమాదాలు జరుగుట, సొంత పనులు వాయిదాపడతాయి. విద్యావంతులతో స్నేహం ఏర్పడుతుంది. పోటీ పరీక్షల్లో విజయం లభిస్తుంది. స్త్రీలతో విరోధం వస్తుంది. భార్యతో ఎడబాటు కలుగుతుంది.



కర్కాటకం: Cancer(పునర్వసు –4, ఈ రాశివారు ఈవారం అన్నదమ్ముల సహాయ సహకారాలు లభిస్తాయి. శుభవార్తలు వింటారు. కళ్ళపోటు అజీర్ణము వంటి వ్యాధులు కలిగే అవకాశం ఉంది. ఋణాల నుండి విముక్తి లభిస్తుంది. భార్యాభర్తల మధ్య విరోధాలు వస్తాయి. పిల్లల యొక్క అభివృద్ధి విషయంలో అసంతృప్తి కలుగుతుంది. పుణ్యక్షేత్రాము సందర్శించే ప్రయత్నం చేస్తారు. వ్యసనాలపై ఆసక్తి కలుగుతుంది. అనవసర ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. వృత్తిరీత్యా అధికారులతో విభేదాలు వస్తాయి.



సింహం: Leo (ముఖ, పుబ్బ, ఉత్తర –1): :సంతానంతో విరోధం. స్థిరాస్తులపై ఆదాయం తగ్గుతుంది. స్థిరాస్తుల విషయంలో బంధువులతో విరోధాలు వస్తాయి. తల్లిగారికి అనారోగ్యం కలుగుతుంది. స్పెక్యులేషన్ వలన కలసివస్తుంది. ఉద్యోగస్తులకు అధికారుల వలన ఇబ్బందులు వస్తాయి. వ్యాపారస్తులకు ఆదాయం తగ్గుతుంది. విదేశాలలో ఉన్న మిత్రుల సహకారం లభిస్తుంది. ఋణప్రయత్నాలు ఫలిస్తాయి. విద్యార్థులు మంచి ఫలితాలు సాధిస్తారు.



కన్య: Virgo (ఉత్తర – 2,3,4, హస్త, చిత్త –1,2)::మాతృ వర్గం వారితో విభేదాలు వస్తాయి. సేవకుల వలన పెంపుడు జంతువుల వలన నష్టం కలుగుతుంది. గృహనిర్మాణాలు వంటి పనులు వాయిదాపడతాయి. సంతానానికి కష్టాలు, అనారోగ్యం కలుగుతుంది. వృత్తిలో అసంతృప్తి, స్వజనులతో వ్యతిరేకత, సొంత ఊరు విడిచి జీవనోపాధి కొరకు ఇతర ప్రాంతాలకు వెళ్తారు. వృత్తిలో చికాకులు వస్తాయి. అదనపు ఆదాయం కొరకు చేసే ప్రయత్నాలు వాయిదాపడతాయి. డబ్బులకు ఇబ్బందులు వస్తాయి.



తుల: Libra (చిత్త –3,4, స్వాతి, విశాఖ –1,2,3 అన్నదమ్ముల నుండి అనుకూలత, సహకారం లభిస్తుంది. ధైర్య సాహసాలు పెరుగుతాయి. పోటీల్లో విజయం లభిస్తుంది. మాతృవర్గంతో విభేదాలు వస్తాయి. కళారంగంలో ఉన్నవారికి వృత్తిలో గుర్తింపు వస్తుంది. నూతన అవకాశాలు లభిస్తాయి. వృత్తిరీత్యా ప్రయాణాలు చేస్తారు. ఆరోగ్యంలో అభివృద్ధి ఉంటుంది.



వృశ్చికం: Scorpio (విశాఖ –4 అనూరాధ, జ్యేష్ఠ) అనూరాధ, జ్యేష్ఠ)ఈవారం ధనలాభం కలుగుతుంది. రహస్య సంపాదన లభిస్తుంది. అదనపు ఆదాయం కొరకు చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. మీది కాని ధనం లభిస్తుంది. వృత్తిరీత్యా అధికారుల నుండి వేధింపులకు గురవుతారు. అయినప్పటికీ తోటి ఉద్యోగుల సహకారంతో సమస్యలు పరిష్కరించుకుంటారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయి. విద్యార్థులు శ్రమకు తగిన గుర్తింపు పొందుతారు. చెడు వార్తలు వినవలసి వస్తుంది.



ధనుస్సు: Sagittarius (మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ –1): వృత్తిలో అభివృద్ధి, గుర్తింపు లభిస్తాయి. అజీర్ణం లేదా నరాలకు సంబంధించిన వ్యాధులు కలుగవచ్చు. వృత్తిరీత్యా స్వార్థపరులైన వ్యక్తులు మిమ్మల్ని మోసం చేయడానికి ప్రయత్నం చేస్తారు. మీ యొక్క వాక్చాతుర్యంతో సమస్యల నుండి తప్పించుకుంటారు. వృత్తిలో మార్పు కొరకు చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. అదనపు సంపాదన పెరుగుతుంది. ఆధ్యాత్మిక ప్రసంగాలలో పాల్గొంటారు.



మకరం: Capricorn (ఉత్తరాషాఢ –2,3,4, శ్రవణం, ధనిష్ఠ –1,2): అనవసర ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. వృత్తిలో అభివృద్ధి కొరకు చెడ్డ వ్యక్తులను ఆశ్రయిస్తారు. అధికారుల ఆగ్రహానికి గురవుతారు. మోకాళ్ళ నొప్పులు, వెన్నుపూసకు సంబంధించిన వ్యాధులు కలుగవచ్చు. తండ్రి లేదా అన్నదమ్ములకు ఆర్థికపరమైన సమస్యలు వస్తాయి. మీ సంతానంలో ఒకరికి మంచి ఉద్యోగం లభిస్తుంది. స్త్రీలకు వృత్తిలో అభివృద్ధి లభిస్తుంది. ఎలక్ట్రానిక్ పరికరాలు కొనుగోలు చేస్తారు.




కుంభం: Aquarius (ధనిష్ఠ–3,4, శతభిష, పూర్వాభాద్ర– 1,2,3 శతభిష, పూర్వాభాద్ర–1,2,3ఆర్థిక లాభం కలుగుతుంది. విదేశాలలో ఉన్న బంధు మిత్రుల నుండి లాభం కలుగుతుంది. మీ పిల్లలు ఆర్థికంగా మీకు సహకరిస్తారు. మీ పరిశోధనలకు తగిన గుర్తింపు లభిస్తుంది. ఋణాలు వసూలు అవుతాయి. వృత్తిలో అదనపు ఆదాయం లభిస్తుంది. ఉద్యోగస్తులకు స్థానచలనం కలుగవచ్చును. మీ కుటుంబంలో ఒకరికి విదేశ అవకాశం వస్తుంది. మంచి పనులకు ధనం సహాయం చేస్తారు. వృత్తిరీత్యా ప్రయాణాలు చేసారు.



మీనం: Pisces (పూర్వాభాద్ర –4, ప్రయత్న కార్యాలు ఫలిస్తాయి. వృత్తి వ్యాపారాలలో లాభం కలుగుతుంది. పుత్రులు విదేశాలు వెళ్లుటకు అవకాశం వస్తుంది. కళత్ర సౌఖ్యము తగ్గుతుంది. భార్యకు అనారోగ్యం కలుగుతుంది. బంగారు ఆభరణాలు అమ్మాల్సివస్తుంది. వ్యాపార భాగస్తులతో విరోధం వస్తుంది. చెడు వార్తలు వినాల్సివస్తుంది. తల్లిగారికి అనారోగ్యం కలుగుతుంది. ఉద్యోగస్థులకు స్థానచలనం కలుగుతుంది. సంతానంతో విరోధం కలుగుతుంది.

ధీరుడు ఒకేసారి మరణిస్తాడు. పిరికివాడు క్షణక్షణం మరణిస్తాడు. కాబట్టి ఎప్పటికీ ధీరుడివలె వుండడానికి ప్రయత్నించాలి. -స్వామి వివేకానంద

ఆలయం



రాక్‌ఫోర్ట్ టెంపుల్

మూడు దేవాలయాల సమాగయంగా ఉన్న రాక్‌ఫోర్ట్ తమిళనాడులో తిరుచ్చి (తిరుచిరాపల్లి)లో ఉన్నది. పర్వత పాదాల వద్ద మనిక వినాయకర్ దేవాలయం ఉండగా...

పేరుకు తగ్గట్టు రాక్‌ఫోర్ట్ టెంపుల్... పర్వతంపై 83 మీటర్ల ఎత్తున శిలలో అత్యద్భుతంగా మలచబడింది. ఈ కొండపై మొత్తం మూడు దేవాలయాలు ఉన్నాయి. ఈ దేవాలయ సముదాయాల నిర్మాణం పల్లవుల హయాంలో ప్రారంభమైనప్పటికీ... ఆ తరువాత విజయనగర రాజుల ఆధ్వర్యంలో మధురై నాయకులు వీటి నిర్మాణాన్ని పూర్తిచేశారు. వీరికాలంలో దేవాలయం ఎంతగా నో అభివృాఎద్ధి చెందింది. ఏకశిలను తొలిచి నిర్మిం చిన రాక్‌ఫోర్ట్ పర్వత శిఖరానికి... ఎంతో కఠినతరమైన 437 ఎగుడు మెట్లు ఎక్కితే గాని చేరుకోలేం.

మూడు దేవా లయాల సమాగయంగా ఉన్న రాక్‌ఫోర్ట్ తమిళనాడులో తిరుచ్చి (తిరుచిరాపల్లి)లో ఉన్నది.
